ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
సుప్రభ
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
శనివారం 8 జూన్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 79 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

## నేటినుంచి మృగశిర కార్తె
చేపమందు పంపిణీకి ఏర్పాట్లు



• 2లో

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## యుద్ధ ప్రాతిపదికన పార్వతి బ్యారేజ్
# పునరుద్ధరణ పనులు

- -ప్రతి పనికి నిర్దిష్ట సమయం నిర్దేశించుకోవాలి
- -డ్యామ్ సెఫ్టీ అథారిటీ సూచనల ప్రకారం బ్యారేజ్ పునరుద్ధరణ
- -బ్యారేజ్ వల్ల వచ్చే సమస్యల పరిష్కారానికి ప్రతిపాదనలు
- -నిర్మాణ సంస్థలకు మంత్రి ఉత్తమ్ కుమార్ ఆదేశం
- -అన్నారం, మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల పరిశీలన
- -94 వేల కోట్లతో కట్టినా పనికిరాకుండా పోయిందన్న ఉత్తమ్








**కరీంనగర్,జూన్7(అక్షరం న్యూస్):**
కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బ తిన్న చోట్ల మరమ్మతు పనులను వేగవంతం చేయాలని నిర్మాణ సంస్థలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. ఎన్నికల కోడ్ ముగియడంతో అన్నారం, మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల పరిశీలనకు మంత్రి ఉత్తమ్ వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ వల్ల కాళేశ్వరంపై రివ్యూ జరగలేదు. భారాస హయాంలోనే మేడిగడ్డ కుంగింది. రూ.94 వేల కోట్లు అప్పు చేసి కట్టిన ప్రాజెక్టు కుంగిపోతే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దానికి వడ్డీ కట్టాల్సి వస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీని సంప్రదించి పరిశీలన చేయమని కోరాం. నిపుణుల కమిటీ కొన్ని సూచనలు చేసింది. మేడిగడ్డ కుంగిన వెంటనే గేట్లు ఎత్తి ఉంటే ఇంత డ్యామేజీ జరిగేది కాదని తేల్చింది. దెబ్బతిన్న చోట్ల కొన్ని రిపేర్లు చేసి

మిగతా 2లో..

## చంద్రబాబు ప్రమాణానికి చురుకుగా
# ఏర్పాట్లు

- -12న మంగళగిరిలోనే ప్రమాణ కార్యక్రమం
- -మోడీ సహా పలువురు ప్రముఖుల రాక
- -మంత్రివర్గ కూర్పుపై త్వరలోనే బాబు చర్చలు
- -స్పీకర్ పదవి కోసం పలువురు నేతల పోటీ

**అమరావతి,జూన్7 (అక్షరం న్యూస్):**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నెల 12వ తేదీన కొలువు దీరనుంది. ఇందుకోసం మంగళగిరిలో ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. వర్షం పడే ఛాన్స్ ఉండడంతో అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రధాని మోడీ సహా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరు కాను న్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం



మిగతా 2లో..

## ఖజానా లోటుపై ప్రభుత్వం సమీక్ష

**ఆదాయ మార్గాలపై ప్రత్యేక దృష్టి**
**ఎల్ఆర్ఎస్ క్లీయర్ చేయాలని నిర్ణయం**
**వివిధ శాఖాధికారులతో భట్టి సమీక్ష**

**హైదరాబాద్,జూన్7(అక్షరం న్యూస్):**
ఖజానా లోటుపై ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. ఆదాయ మార్గాలపై అన్వేషణ చేపట్టింది. ఆదాయం పెంచుకుంటే తప్ప అప్పులకు వడ్డీలు కట్టలేని దుస్థతి ఏర్పడింది. ఈ క్రమంలో వివిధ శాఖల అధికారులతో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సమీక్షించారు. మంత్రులు పొంగులేటి, పొన్న ప్రభాకర్‌లు కూడా ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్‌పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ దరఖాస్తులు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే ఈ పక్రియ ప్రారంభమైందని, సంబంధిత దరఖాస్తులను పూర్తి చేయడంలో ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల

మిగతా 2లో..



## ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతుల
# షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్,జూన్7(అక్షరం న్యూస్):**
ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతుల షెడ్యూల్‌ను రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం సాయంత్రం విడుదల చేసింది. ఈ నెల 8 నుంచి ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతుల పక్రియ ప్రారంభం కానుంది. పదవీ విరమణకు 3 ఏండ్ల లోపు ఉన్న వారికి తప్పనిసరి బదిలీ నుంచి మినహాయింపు ఇవ్వనున్నారు. మల్టీ జోన్ 1లో శనివారం నుంచి ఈ నెల 22వ తేదీ వరకు, మల్టీ జోన్ 2లో రేపట్నుంచి ఈ నెల 30 వరకు బదిలీలు, పదోన్నతులు చేపట్టనున్నారు. కోర్టు కేసులతో గతంలో ఎక్కడ పక్రియ ఆగిపోయిందో అక్కడి నుంచి బదిలీల పక్రియ ప్రారంభం కానుంది. టెట్‌తో సంబంధం లేకుండానే ఉపాధ్యాయుల పదోన్నతుల పక్రియ జరగనుంది.





## సీడబ్ల్యూసీ భేటీ కోసం ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్

రాష్ట్ర వ్యవహారాలపై కాంగ్రెస్ పెద్దలతో సమాలోచన



• 2లో

## రాష్ట్రంలో కుప్పకూలిన రాజ్యాంగ వ్యవస్థలు

**ఓడిన నేతలకు రక్షణ లేకుండా పోయింది**
**ట్విట్టర్‌లో జగన్ ఆవేదన**

**అమరావతి,జూన్7(అక్షరం న్యూస్):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థలు కుప్పకూలిపోయాయని వైసీపీ అధినేత వైఎస్ జగన్ సోషల్ మీడియాలో ట్వీట్ చేశారు. చంద్రబాబు రాజకీయ కక్షసాధింపులతో ప్రజాస్వామ్యానికే పెనుముప్పు వచ్చింది, టీడీపీ యథేచ్ఛ దాడులతో ఆటవిక పరిస్థితులు తలెత్తాయని ఆయన పేర్కొన్నారు. యంత్రాంగం మొత్తం

మిగతా 2లో..



## ఎన్డీయే పక్షనేతగా మూడోసారి
# ఏకగ్రీవ ఎన్నిక..

**సంతోషం వ్యక్తం చేసిన మోదీ**

ఎన్డీయే పక్ష నేత గా నరేంద్ర మోదీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం ఉదయం ఢిల్లీలోని పాత పార్లమెంట్ భవనంలో ఎన్డీయే కూటమి సమావేశం లో కొత్తగా ఎన్నికైన ఎంపీలు, ఎన్డీయే కూటమి నేతలు మోదీని మూడోసారి ఎన్డీయే పక్షనేతగా ఏక్రగీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా

మిగతా 2లో..



## 21 వరకు కవిత జ్యుడిషియల్ కస్టడీ
# పొడిగింపు

**న్యూఢిల్లీ,జూన్7:**
ఢిల్లీ మద్యం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితురాలిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు జ్యుడీషియల్ కస్టడీ కోరుతూ శుక్రవారం సీబీఐ అధికారులు రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. దీంతో మరోసారి కవితకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించింది. జూన్ 21 వరకు రౌస్ అవెన్యూ కోర్టు కవితకు కస్టడీని పొడిగించింది. తదుపరి విచారణను జూన్ 21వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. అదే రోజు సీబీఐ చార్జిషీట్ పరిగణనలోకి తీసుకునే అంశంపై రౌజ్ అవెన్యూ కోర్టు విచారణ జరపనున్నది. సీబీఐ కేసులో కవితపై దాఖలైన చార్జిషీట్‌ను కోర్టు విచారణకు తీసుకున్నది. తాను చదువుకోవడానికి కొత్తగా 9 పుస్తకాలు కావాలని కోర్టును కవిత కోరింది. కవిత అభ్యర్థనను రౌస్ అవెన్యూ కోర్టు అంగీకరించింది.



## యుద్ధ ప్రాతిపదికన పార్వతి బ్యారేజ్

# పునరుద్ధరణ పనులు

అన్నారం, మేడిగడ్డ, సుందిళ్ల మూడు బ్యారేజీల గేట్లు ఎత్తిపెట్టాలని చెప్పింది. ఆ పనుల పరిశీలన చేయడానికి వచ్చా. మేడిగడ్డ, అన్నారం వద్ద పనులు వేగంగా జరుగుతున్నాయి. సుందిళ్ల బ్యారేజీ పనులు నెమ్మదిగా జరుగుతుండటంతో వేగవంతం చేయాలని చెప్పాం. వర్షాలకు ముందే పనులు పూర్తి కావాలని నిర్మాణ సంస్థలను ఆదేశించాం. తుమ్మడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మిస్తాం అని ఉత్తమ్ చెప్పారు. రిపేర్లు చేసినా బ్యారేజీల గేట్లు ఎత్తాల్సిందే నన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. కాళేశ్వరంలోని బ్యారేజీలను పరిశీలించిన ఉత్తమ్.. ఎన్డీఎస్ఏ సూచనల మేరకే మరమ్మతులు చేస్తున్నట్లు చెప్పారు. నిపుణుల కమిటీ సూచనలు ఇచ్చే వరకు గేట్లు ఓపెన్ చేస్తామని చెప్పారు. కేసీఆరేమో నీళ్లు స్టోరేజ్ చేయొచ్చని ప్రచారం చేస్తున్నారు.. ఎన్డీఎస్ఏ వద్దంటోందని అన్నారు. మేడిగడ్డ, అన్నారం బ్యారేజ్ లో పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు ఉత్తమ్. సుందిళ్లలో నవయుగ కంపెనీ పనుల్లో ఆలస్యంగా జరుగుతున్నాయన్నారు. పనులు వేగవంతం చేయాలని నవయుగ కంపెనీ ప్రతినిధులను హెచ్చరించామన్నారు. కాంట్రాక్టు నిర్మాణ సంస్థల ఖర్చుతోనే ప్రస్తుతం తాత్కాలిక మరమ్మత్తులు జరుగుతున్నాయని చెప్పారు. ఎల్లంపల్లికి నీటిని ఎత్తి పోయవచ్చని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే మేడిగడ్డ కుంగిందన్నారు. పాలమూరు రంగారెడ్డికి 20 వేల కోట్లు ఖర్చు పెట్టి ఎకరాకు నీళ్ళియ్యలేదన్నారు. ఎన్నికల కోడ్ ఉండటంతో కాళేశ్వరం ప్రాజెక్టుపై రివ్యూ చేయలేదన్నారు ఉత్తమ్. కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగంగా ఉంది.. 90వేల కోట్లకు వడ్డీ చెల్లిస్తున్నామని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఫలితాలు చూసిన తర్వాత కేసిఆర్ గురించి మాట్లాడుకోడం వేస్ట్ అని అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు నీళ్లు వచ్చే ప్రాజెక్ట్ చేపట్టడతామని చెప్పారు. సుందిళ్ళ బ్యారేజ్ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను, గుత్తేదారు ఏజెన్సీలను ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నిర్మించిన మూడు బ్యారేజ్ ల సందర్శనలో భాగంగా శుక్రవారం తొలుత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంథని మండలం సిరిపురం గ్రామం వద్ద నిర్మించిన సుందిళ్ల

(పార్వతి) బ్యారేజ్ ను సందర్శించారు. సుందిళ్ల (పార్వతి) బ్యారేజ్ ను ఆసాంతం మంత్రి పరిశీలించారు. జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అందించిన సూచనల ప్రకారం మరమ్మత్తు, పునరుద్ధరణ పనులు వేగవంతంగా పూర్తి కావాలని, క్షేత్రస్థాయిలో పనుల పురోగతిలో ఆశించిన మేర ఫలితం కనపడటం లేదని, అవసరమైన మేర అదనపు బృందాలను ఏర్పాటు చేసి పనులు వేగవంతం చేయాలని మంత్రి అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. బ్యారేజ్ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని, ప్రతి పనికి సంబంధించి నిర్దేశిత సమయాన్ని నిర్దేశించుకొని దానిలోపు ఆ పని పూర్తి చేసే విధంగా ఏజెన్సీలు పనిచేయాలని, ఏ పని ఎప్పటి వరకు పూర్తవుతుందో కాగితంపై షెడ్యూల్ రూపొందించి అందించాలని మంత్రి ఆదేశించారు. సుందిళ్ల (పార్వతి) బ్యారేజ్ సమీపంలో గల పంప్ హౌస్ సంరక్షణ కోసం నిర్మిస్తున్న కట్ట వల్ల స్థానికులకు కలిగే నష్టాన్ని స్థానిక మంత్రివర్యులు తో కలిసి అంచనా వేసి వాటి పరిష్కార మార్గాలను సూచిస్తూ ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి సంబంధిత ఇంజనీరింగ్ అధికారిని ఆదేశించారు. ప్రాజెక్టు ఈ.ఎన్.సి అనిల్ కుమార్ జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఆదేశాల ప్రకారం క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న పనుల వివరాలను మంత్రికి వివరించారు. రాబోయే వానాకాలంలో మూడు బ్యారేజీల సంరక్షణకు, తదుపరి ఎటువంటి డ్యామేజీ జరగకుండా పనులు చేపట్టామని ఈఎన్సీ తెలిపారు. సుందిళ్ల (పార్వతి) బ్యారేజ్ వద్ద కొట్టుకుపోయిన ఇసుక పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నామని , జాతీయ డ్యామ్ సేఫ్టీ



అథారిటీ సూచనల ప్రకారం జియో ఫిజికల్, జియో టెక్నికల్ జనరల్ పరీక్షలు నిర్వహించి కొట్టుకుపోయిన ఇసుకను అంచనా వేసి వాటిని పునరుద్ధరించి బ్యారేజ్ ఎటువంటి మరమ్మత్తుకు గురికాకుండా సంరక్షణ చర్యలు చేపడుతున్నామని, మంత్రి ఆదేశాల మేరకు పనులను క్షేత్రస్థాయిలో వేగవంతం చేసి రాబోయే పది రోజుల్లో పునరుద్ధరణ పనులు పూర్తి చేస్తామని ఈఎన్సీ అన్నారు. అనంతరం మీడియాతో రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయినప్పటికి నిర్లక్ష్యం వహిస్తూ ఎటువంటి మరమ్మత్తులు చేపట్టలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 3 బ్యారేజీల పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలను సూచించాలని, దేశంలోనే పార్లమెంట్ ద్వారా ఏర్పాటు చేసిన అత్యున్నత సంస్థ అయిన జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీలకు బాధ్యత అప్పగించడం జరిగిందని అన్నారు. జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అందించిన మధ్యంతర నివేదిక ప్రకారం రాబోయే వానా కాలంలో మూడు బ్యారేజీల సంరక్షణ కోసం పనులు చేపట్టామని, క్షేత్రస్థాయిలో బ్యారేజీలను పరిశీలించి ఆ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేలా సంబంధిత ఏజెన్సీలను, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలను పరిశీలించేందుకు తమ ప్రభుత్వం సుప్రీంకోర్టు మాజీ జడ్జ్ జస్టిస్ ఆధ్వర్యంలో వేసిన జ్యుడీషియల్ కమిషన్ సైతం ప్రాజెక్టును సందర్శిస్తుందని మంత్రి అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం మేరకు తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీని తప్పనిసరిగా నిర్మిస్తామని మంత్రి పేర్కొన్నారు. అనంతరం భూపాల్ పల్లి జిల్లాలో ఉన్న అన్నారం(సరస్వతి) బ్యారేజీ సందర్శనకు మంత్రి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఈ.ఎన్.సి జనరల్ జి.అనిల్ కుమార్, ఎస్.ఈ.ఏం. కరుణాకర్, ఈ.ఈ. సర్దార్ ఓంకార్ సింగ్, ఇతర నీటీ పారుదల అధికారులు, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కుప్పకూలిన రాజ్యాంగ వ్యవస్థలు

నిర్వీర్యం అయిపోయింది అని ఆరోపించిన ఆయన వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలపైనా ఉన్మాదంతో దాడులు చేస్తున్నారని అన్నారు. పార్టీ నుంచి పోటీ చేసిన అభ్యర్థులకు రక్షణెళి లేకుండా పోయిందని అంటూ వల్లభనేని వంశీ, కొడాలి నాని, దేవినేని అవినాష్ ఇళ్లపై టీటీపీ కార్యకర్తల దాడిని పరోక్షముగా ప్రస్తావించారు. ఉన్నత చదవులకు కేంద్రాలైన యూనివర్శిటీల్లో ఆచార్యులపై దౌర్జన్యాలకు దిగి వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అంటూ ఎస్వీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీకాంత్ రెడ్డి మీద పలువురు నిరసనకు దిగిన అంశాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. గడచిన ఐదేళ్లలో పాలనా సంస్కరణలు, పేదలను ఆదుకునే కార్యక్రమాలతో దేశంలో రాష్ట్రానికి వచ్చిన పేరు ప్రఖ్యాతులన్నింటినీ దెబ్బతీసి కేవలం మూడురోజుల్లోనే హింసాయుత రాష్ట్రంగా మార్చారని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యానికి, పౌరస్వేచ్ఛకు తీవ్ర భంగం వాటిల్లుతోందని, గౌరవ గవర్నర్ జోక్యం చేసుకోవాలని మరోసారి విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. హింసాయుత ఘటనల్లో బాధితులైన పార్టీ కార్యకర్తలకు, నా అన్నదమ్ములకు, నా అక్కచె÷-లలెమ్మలకు వైసీపీ తోడుగా నిలుస్తుందని భరోసా ఇస్తున్నానని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

## ఎన్డీయే పక్షనేతగా మూడోసారి ఏకగ్రీవ ఎన్నిక..

మోదీకి నేతలు శుభాకాంక్షలు తెలిపారు.మోదీ నాయకత్వాన్ని సమర్థిస్తూ బీజేపీ ఎంపీ రాజ్‌నాథ్ సింగ్ తీర్మానం ప్రవేశ పెట్టారు. ఎన్డీయే లోక్‌సభా పక్ష నేతగా మోదీ పేరును ప్రతిపాదించారు. రాజ్‌నాథ్ ప్రతిపాదనను అమిత్ షా, గడ్కరీ, చంద్రబాబు, నితీశ్ కుమార్, ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్, కుమారస్వామి తదితరులు బలపరిచారు. దీంతో ఎన్డీయే పక్షనేతగా మోదీ ఎన్నిక ఏకగ్రీవమైంది. అనంతరం ఎన్డీయే కూటమి పార్టీల నేతలంతా మోదీకి పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు.
అనంతరం మోదీ ప్రసంగించారు. ఎన్డీయే పక్షనేతగా ఎన్నిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన ఎంపీలకు శుభాకాంక్షలు తెలిపారు. 'ఎన్డీయే పక్ష నేతగా ఎన్నిక కావడం సంతోషంగా ఉంది. నాపై విశ్వాసం ఉంచి ఎన్డీయే నేతగా ఎన్నుకున్నారు. దేశానికి ఇంకా సేవచేసే భాగ్యం లభించింది. 22 రాష్ట్రాల్లో ఎన్డీయేకు ప్రజలు అధికారం ఇచ్చారు. ఎన్నికలకు ముందే ఏర్పడే కూటమి.. ఎన్డీయేలాగా ఎన్నడూ విజయవంతం కాలేదు. ప్రభుత్వ ఏర్పాటుకు మెజారిటీ అవసరం. కానీ ప్రభుత్వం నడపటానికి అందరి సహకారం అవసరం. అందుకే అందరి సహకారంతో ముందుకెళ్తాం' అని మోదీ తెలిపారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే విజయానికి కార్యకర్తలే కారణమన్నారు. రాత్రింబవళ్ల కష్టానికి ఫలితం దక్కిందన్నారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడానికి కార్యకర్తలు తీవ్రంగా శ్రమించారని, మండే ఎండలను అధిగమించి పనిచేశారని కొనియాడారు. మిత్రపక్షాల కార్యకర్తలకు ఈ సందర్భంగా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను అని మోదీ పేర్కొన్నారు.

## నేటినుంచి మృగశిర కార్తె

**హైదరాబాద్,జూన్7(అక్షరం న్యూస్):**

హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో మృగశిర కార్తెను పురస్కరించుకుని శని,ఆదివారాల్లో రెండ్రోజుల పాటుచేప ప్రసాదాన్ని పంపిణీ చేయనున్నారు. ఇందుకుగాను అధికారులు తగిన ఏర్పాట్లు చేసారు. మత్స్యశాఖ అవసరమైన చేప పిల్లలను సమకూరుస్తుండగా, దూర ప్రాంతం నుంచి వచ్చే వారు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు తెలంగాణ ఆర్టీసీ అదనంగా 130 ప్రత్యేక బస్సులు నడుపుతోంది. చేప ప్రసాదం కోసం నగరానికి వచ్చేవారు ఇబ్బందులు పడకుండా వివిధ ప్రాంతాల నుంచి నేరుగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌కు బస్సులు నడుపుతోంది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, కాచిగూడ రైల్వే స్టేషన్, జేబీఎస్, ఈసీఐఎల్, ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్, దిల్‌సుఖ్‌నగర్, ఎన్జీవోస్ కాలనీ, మిథాని, ఉప్పల్, చార్మినార్, గోల్కొండ, రాంనగర్, రాజేంద్రనగర్, రిసాల బజార్, పటాన్‌చెరు, జీడిమెట్ల, కేపీహెచ్‌బీ, గచ్చిబౌలి నుంచి ఈ బస్సులు అందుబాటులో ఉంటాయి.

## ఖజానా లోటుపై ప్రభుత్వం సమీక్ష

నోటిఫికేషన్ ముందే ఒఖా దరఖాస్తులు పూర్తిచేయకపోవడానికి గల కారణాలపై సమీక్షించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఈ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి ఖజానాకు అదనపు ఆదాయం సమకూర్చాలని కోరారు. పూర్తిగా అర్హత ఉన్న స్థలాలకే ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం అమలు చేయాలని, ప్రభుత్వ భూములు కబ్జా చేసి ఈ పథకం కింద ప్రయోజనం పొందే ప్రమాదం పొంచి ఉందని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఆదాయం పెంచే మార్గాలు అన్వేషించాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ఆర్థిక, రెవెన్యూ, ఎక్సైజ్, రవాణా, ఆరోగ్యశ్రీ విభాగాల పనితీరును సమీక్షించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. సమీక్షలో భాగంగా గత రెండు నెలల ఆర్థిక ప్రగతిని సమీక్షించారు. ఆ తర్వాత బ్జడెట్ అంచనాలకు అనుగుణంగా ఈ ఆర్థిక సంవత్సరంలోని మొదటి రెండు నెలలు కనబరిచిన పనితీరును సమీక్షించి ఆయా శాఖల్లో పనితీరు మెరుగుపరచుకోవడానికి యంత్రాంగాన్ని సిద్ధం చేసుకుని ఎలాంటి లీకేజీలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని పటిష్ట పరిచి బ్జడెట్ అంచనాలను అందుకోవాలని వివరించారు. ఆదాయం పెంచుకునేందుకు వాణిజ్య పన్నుల శాఖలో వేసిన కమిటీ పనితీరును డిప్యూటీ సీఎం భట్టి అడిగి తెలుసుకున్నారు. ఆదాయం పెంచుకునేందుకు కమర్షియల్ టాక్స్ విభాగాల్లో తరచూ సమీక్ష సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఆర్టీసీ ప్రస్తుతం వివిధ బ్యాంకులు, సంస్థలకు చెల్లిస్తున్న రుణాల వడ్డీ రేటును సమీక్ష చేసుకొని, తక్కువ వడ్డీ రేటు ఇచ్చే సంస్థలకు రుణాలు బదలాయింపు చేసుకుని ఆదాయం పెంచుకునే మార్గాలు అన్వేషించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఇటీవల సింగరేణిలో చేసిన ఈ ప్రయోగం ద్వారా వందల కోట్ల ప్రయోజనం చేకూరిన విషయాన్ని ఆర్టీసీ, రవాణా శాఖ అధికారులకు వివరించారు. హౌసింగ్ బోర్డ్, రాజీవ్ స్వగృహ పథకాల ద్వారా నిర్మించిన ఇల్లు, వచ్చిన ఆదాయం వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికీ



విక్రయించని ఇల్లు, ఇళ్ల స్థలాలు వాటి పరిస్థితిని సమీక్షించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా సామాన్యుడు సంతృప్తి చెందడమే ప్రధాన లక్ష్యమని అధికారులకు సూచించారు. ఆరోగ్యశ్రీ బకాయిలను నెలవారి చెల్లించే పద్ధతిని
ఆచరణలో పెడుతున్నట్టు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రిలో అమలు చేస్తున్న ప్యాకేజీల ధరలకే ప్రైవేటు ఆస్పత్రిలో ఆయా చికిత్సలు అందించేందుకు వారిని ఒప్పించాలని, ఈ పథకం సామాజిక బాధ్యతలో భాగమని వారికి వివరించాలని, వారితో చర్చలు జరపాలని డిప్యూటీ సీఎం అధికారులను కోరారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, కమర్షియల్ టాక్స్ కమిషనర్ శ్రీదేవి, రవాణా శాఖ కమిషనర్ బుద్ధ ప్రసాద్, ఆర్థిక శాఖ జాయింట్ సెక్రెటరీ హరిత, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సీడబ్ల్యూసీ భేటీ కోసం ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్

**హైదరాబాద్,జూన్7(అక్షరం న్యూస్):**


తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లారు. శనివారం ఢిల్లీలో జరిగే సీడబ్ల్యూసీ సమావేశంలో ఆయన పాల్గొననున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పెద్దలతో సీఎం సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు మంత్రివర్గ విస్తరణ జరగలేదు. తాజాగా లోక్‌సభ ఎన్నికలు ముగియడంతో ఈ అంశంపై చర్చించే అవకాశం ఉంది. అలాగే నామినేటెడ్ పోస్టుల భర్తీ, పీసీసీ నూతన అధ్యక్షుడి ఎంపిక తదితర విషయాలపై చర్చిస్తారని సమాచారం. సీడబ్ల్యూసీ సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ కూడా పాల్గొననున్నారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు వంశీచంద్‌రెడ్డి, దామోదర్ రాజనర్సింహ హాజరు కానున్నారు.

## చంద్రబాబు ప్రమాణానికి చురుకుగా ఏర్పాట్లు

చేస్తారు. ఆ రోజే కొందరు మంత్రులుగా ప్రమాణం చేసే అవకాశం ఉంది. అయితే ఎవరెవరు మంత్రులన్నది బాబు ఢిల్లీ నుంచి వచ్చిన తరవాత నిర్ణయించనున్నారు. ఇందులో ప్రధానంగా లోకేశ్, యనమల రామకృష్ణుడు, అచ్చన్నాయుడు, నారాయణ, తదితరుల పేర్లు వినిపిస్తున్నాయి. బిజెపి, జనసేనల నుంచి ఎవరన్నది కూటమి నేతల చర్చల్లో తేలనుంది. ఇదిలావుంటే స్పీకర్ పదవి కూడా కీలకమే కావడంతో పలువురు దీనికోసం పట్టుబట్టే అవకాశం ఉంది. స్పీకర్ పదవిపై మాత్రం సస్పెన్స్ వీడటం లేదు. స్పీకర్ పోస్ట్ కోసం ముగ్గురు, నలుగురు పోటీ పడుతున్నారు. జనసేన కోరుకుంటే

నాదెళ్లకు ఆ పదవి దక్కవచ్చు. ఇకపోతే శాసనసభ వ్యవహారాలపై పట్టున్న నేతనే ఎన్నుకునే అవకాశం ఉంది. అయితే స్పీకర్ పదవి కోసం పోటీ పడుతున్న వారిలో ప్రముఖంగా వినిపిస్తోన్న పేరు రఘురామ కృష్ణరాజు. ఉండి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలుపొందారు. 2019 ఎన్నికల్లో నరసాపురం నుంచి పోటీ చేసి గెలుపొందిన సంగతి తెలిసిందే. తొలి నుంచి వైసీపీ, జగన్ లక్ష్యంగా విమర్శలు చేయడంతో టా÷-గ్గ్ం÷ట్ అయ్యారు. అందుకోసమే నాలుగున్నరేళ్లు ఢిల్లీలో ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. అక్రమ కేసు బనాయించి రఘురామను వైసీపీ ప్రభుత్వం అరెస్ట్ చేయించింది. ఆ తర్వాత టీడీపీలో చేరి, ఉండి నుంచి పోటీ చేసి, గెలుపొందారు. తనకు స్పీకర్ పదవి కావాలని టీడీపీ అధినేత చంద్రబాబును రిక్వెస్ట్ చేసినట్టు తెలుస్తోంది.రఘురామ తర్వాత ప్రముఖంగా వినిపిస్తోన్న పేరు కళా వెంకట్రావు. రాష్ట్ర విభజన తర్వాత తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సారి చీపురుపల్లిలో మంత్రి బొత్స సత్యనారాయణను మట్టి కరిపించారు. తనకు స్పీకర్ పదవి కావాలని కళా వెంకట్రావ్ అడుగుతున్నారని తెలిసింది.కళా వెంకట్రావు తర్వాత మరొకరి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. సీనియర్ నేత ఆనం రాంనారాయణ రెడ్డి స్పీకర్ పదవిని ఆశిస్తున్నారు. ఆత్మకూరు నుంచి పోటీ చేసిన రాం నారాయణ రెడ్డి మేకపాటి విక్రమ్ రెడ్డిపై 7 వేల పైచిలుకు ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. స్పీకర్ పదవి చేపట్టాలని ఆసక్తితో ఉన్నారు. ఇదే విషయం చంద్రబాబుతో చెప్పారని తెలిసింది. వీరేకాక మరో ఇద్దరు, ముగ్గురు కూడా స్పీకర్ పోస్ట్ కోసం పట్టు బడుతున్నారు.

### బిసి డిక్లరేషన్‌ను మర్చిపోతారేమో ?
### సోషల్ మీడియా వేదికగా ఆర్ఎస్పీ ట్వీట్



హైదరాబాద్,జూన్7: కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను గుర్తు చేస్తూ బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్ చేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను సిద్ధరామయ్య సాక్షిగా కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు. అయితే ఆరు గ్యారెంటీల మాదిరిగానే బీసీలను కూడా మోసం చేసే అవకాశం ఉన్నందును తెలంగాణ బీసీలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆర్ఎస్పీ హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపే బీసీ కులగణన చేస్తామని చెప్పి, కేవలం అసెంబ్లీ తీర్మానంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం సరిపెట్టింది. బీసీ కమిషన్ ఇప్పటి వరకు ఈ విషయంలో ఏం చేసిందో ఎవరికీ తెలియదు. బీసీ సబ్ ఎ÷-లాన్ జాడ కూడా లేదు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి చట్టపరమైన అడ్డంకులు పెద్దగా ఏమీ లేవని నా భావన. ఇప్పటికే సమగ్ర కుటుంబ సర్వేలో తెలంగాణలో బీసీల శాతం 54 శాతం అని తేలింది. దాని ఆధారంగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ ఒక ఆర్డినెన్సు ముందు జారీ చేయండి. చట్టం తరువాత తీసుకురావొచ్చు. మళ్లీ సమయం లేదంటూ బుకాయిస్తూ పాత రిజర్వేషన్లతోనే (23 శాతం) ఎన్నికలు జరిపి బీసీలను మోసం చేయాలని చూస్తే కాంగ్రెసు నాయకుల బతుకులు పల్లేర్లయితయి.. ఖబర్దార్ అంటూ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

## ఆస్తిపన్ను మదింపు..వాటర్ బిల్లులపై నజర్

ఆదాయాన్ని సమకూర్చేందుకు జిహెచ్ఎంసి కసరత్తు

హైదరాబాద్,జూన్7(ఆర్ఎన్ఎ):ఆస్తులు, భవనాల సమగ్ర సర్వే చేయాలని జిహెచ్ఎంసీ కీలక నిర్ణయం తీసుకుంది. ఆస్తి, నీరు, ఇతర పన్నులను సంబంధించి సమర్థవంతంగా రికవరీ చేయడానికి.. డిఫాల్టర్లను మెరుగ్గా ట్రాకింగ్ చేయడానికి జిఎస్ఐ ఆధారిత సర్వేకు గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సిద్ధమవుతోంది. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా.., ప్రతీ ఎ÷-లాట్, భవనం యొక్క సరిహద్దులను తెలుసుకోవడానికి సిటిజన్ సెంట్రిక్ సర్వీస్ తో ఉపగ్రహ డేటా, డ్రోన్ లను ఉపయోగించాలని నిర్ణయం తీసుకున్నారు అధికారులు. ఈ సంఫర్భంగా ఆస్తులను తక్కువ అంచనా వేయడం, పన్నులు ఎగవేస్తున్న వారిపై నిఘా ఉంచేందుకు జిఐఎస్ సర్వే సహాయపడుతుందని అధికారులు భావిస్తున్నారు.ఈ పనిని నియో జియో ఏజెన్సీకి రెండేళ్ళ పాటు భాధ్యతలు జిహెచ్ఎంసీ అప్పగించింది. ఈ సర్వేలో ఏడాదిన్నరలో ఏకంగా 20 లక్షల భవనాలను సర్వే చేసేలా ఏజెన్సీ కి టా÷-గ్గ్ం÷ట్?పెట్టనున్నట్లు సమాచారం. సర్వే వివరాలను ఏరోజుకు ఆరోజు సంబంధిత సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు అందించేలా ప్లాన్చేయనున్నారు. ఈ విషయంలో రిపోర్టు అందగానే సర్కిల్ స్థాయి అధికారులు భవనం విస్తీర్ణం ఇదివరకు ఎంత ఉండేది,
ఇప్పుడు ఏమైనా మార్పు ఉందా అన్న వివరాలను పరిశీలించి., విస్తీర్ణంలో మార్పు ఉంటే వెంటనే వారి అసెస్మెంట్ లో విస్తీర్ణాన్ని మార్చి జీహెచ్ఎంసీ యాక్ట్ ప్రకారం రెండున్నరేండ్ల ప్రపార్టీ ట్యాక్స్ ను వెంటనే వసూలు చేయనున్నారు. ఇలాంటి సర్వే ఇప్పటికే మహారాష్ట్ర లోని బృహన్ ముంబై కార్పొరేషన్ అమలు పరుస్తుంది. జీహెచ్ఎంసీ అధికారులు కొందరు అక్కడి పనితీరును ఇదివరకే పరిశీలించారు.




## కీలక వడ్డీరెట్లు యధాతథం

### ఆర్‌బిఐ పరపతి విధానం ప్రకటించిన శక్తికాంత్ దాస్

ముంబై,జూన్7:

కీలక వడ్డీ రేట్లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యధాతథంగా ఉంచింది . వరుసగా ఎనిమిదోసారి కూడా వడ్డీ రేట్లలో ఎటువంటి మార్పు చేయలేదు. రెపోరేటు 6.5 శాతంగానే కొనసాగనున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. ద్రవ్య పరపతి కమిటీ వివరాలను ఆయన వెల్లడిస్తూ.. ఆర్థిక వృద్ధి రేటు మెరుగ్గా ఉన్న కారణంగా.. ద్రవ్యోల్బణం అదుపులోనే ఉందన్నారు. గడిచిన కొన్నాళ్ల నుంచి ప్రపంచవ్యాప్తంగా ఏదో ఒక సంక్షోభం వస్తూనే ఉన్నదని, కానీ భారతీయ ఆర్థిక వ్యవస్థ మాత్రం బలమైన పునాదులతో ఉందని, ఇలాంటి అస్థిర వాతావరణంలో చాలా అప్రమత్తంగా ఉండాలని దాస్ పేర్కొన్నారు.రెపో రేటును 6.5 శాతం వద్దే ఉంచామని, గతంలో 2023లో చివరిసారి రెపో రేటును మార్చినట్లు తెలుస్తోంది. రెపో రేటును యధాతథంగా ఉంచేందుకు ఆరుగురు ఎంపీసీ సభ్యుల్లో నలుగురు అనుకూలంగా ఉన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన బ్యారేజ్ పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలి

-రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
-జాతీయ డ్యామ్ సెఫ్టీ అథారిటీ సూచనల ప్రకారం బ్యారెజ్ పునరుద్ధరణ చర్యలు
-ప్రతి పనికి నిర్దిష్ట సమయం నిర్దేశించుకుని వేగవంతంగా పూర్తి చేయాలి
-బ్యారేజ్ వల్ల స్థానికంగా వచ్చే సమస్యల పరిష్కారానికి ప్రతిపాదనలు సమర్పించాలి
-సుందిళ్ళ బ్యారేజ్ వద్ద జరుగుతున్న పునరుద్ధరణ పనులు పరిశీలించేందుకు వచ్చిన రాష్ట్ర నీటి పారుదుల, పౌర సరఫరాల శాఖ మంత్రి





**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ -07 అక్షరం న్యూస్**

సుందిళ్ళ బ్యారేజ్ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను, గుత్తేదారు ఏజెన్సీలను ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నిర్మించిన మూడు బ్యారేజ్ ల సందర్శనలో భాగంగా శుక్రవారం రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంథని మండలం సిరిపురం గ్రామం వద్ద నిర్మించిన సుందిళ్ల (పార్వతి) బ్యారేజ్ ను సందర్శించారు. సుందిళ్ల (పార్వతి) బ్యారేజ్ ను ఆసాంతం మంత్రి పరిశీలించారు. జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అందించిన సూచనల ప్రకారం మరమ్మత్తు, పునరుద్ధరణ పనులు వేగవంతంగా పూర్తి కావాలని, క్షేత్రస్థాయిలో పనుల పురోగతిలో ఆశించిన మేర ఫలితం కనపడటం లేదని, అవసరమైన మేర అదనపు బృందాలను ఏర్పాటు చేసి పనులు వేగవంతం చేయాలని మంత్రి అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. బ్యారేజ్ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని, ప్రతి పనికి సంబంధించి నిర్దేశిత సమయాన్ని నిర్దేశించుకొని దానిలోపు ఆ పని పూర్తి చేసే విధంగా ఏజెన్సీలు పనిచేయాలని, ఏ పని ఎప్పటి వరకు పూర్తవుతుందో కాగితంపై షెడ్యూల్ రూపొందించి అందించాలని మంత్రి ఆదేశించారు. సుందిళ్ల (పార్వతి) బ్యారేజ్ సమీపంలో గల పంప్ హౌస్ సంరక్షణ కోసం నిర్మిస్తున్న కట్ట వల్ల స్థానికులకు కలిగే నష్టాన్ని స్థానిక మంత్రివర్యులు తో కలిసి అంచనా వేసి వాటి పరిష్కార మార్గాలను సూచిస్తూ ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి సంబంధిత ఇంజనీరింగ్ అధికారిని ఆదేశించారు.

ప్రాజెక్టు ఈ.ఎన్.సి అనిల్ కుమార్ జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఆదేశాల ప్రకారం క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న పనుల వివరాలను మంత్రికి వివరించారు. రాబోయే వానాకాలంలో మూడు బ్యారేజీల సంరక్షణకు, తదుపరి ఎటువంటి డ్యామేజీ జరగకుండా పనులు చేపట్టామని ఈఎన్సీ తెలిపారు. సుందిళ్ల (పార్వతి) బ్యారేజ్ వద్ద కొట్టుకుపోయిన ఇసుక పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నామని , జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల ప్రకారం జియో ఫిజికల్, జియో టెక్నికల్ జనరల్ పరీక్షలు నిర్వహించి కొట్టుకుపోయిన ఇసుకను అంచనా వేసి వాటిని పునరుద్ధరించి బ్యారేజ్ ఎటువంటి మరమ్మత్తుకు గురికాకుండా సంరక్షణ చర్యలు చేపడుతున్నామని, మంత్రి ఆదేశాల మేరకు పనులను క్షేత్రస్థాయిలో వేగవంతం చేసి రాబోయే పది రోజుల్లో పునరుద్ధరణ పనులు పూర్తి చేస్తామని ఈఎన్సీ అన్నారు. అనంతరం మీడియాతో లిరాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,లి గత ప్రభుత్వ హయాంలో మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయినప్పటికి నిర్లక్ష్యం వహిస్తూ ఎటువంటి మరమ్మత్తులు చేపట్టలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 3 బ్యారేజీల పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలను సూచించాలని, దేశంలోనే పార్లమెంట్ ద్వారా ఏర్పాటు చేసిన అత్యున్నత సంస్థ అయిన జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీలకు బాధ్యత అప్పగించడం జరిగిందని అన్నారు. జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అందించిన మధ్యంతర నివేదిక ప్రకారం రాబోయే వానా కాలంలో మూడు బ్యారేజీల సంరక్షణ కోసం పనులు చేపట్టామని, క్షేత్రస్థాయిలో బ్యారేజీలను పరిశీలించి ఆ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేలా సంబంధిత ఏజెన్సీలను, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలను పరిశీలించేందుకు తమ ప్రభుత్వం సుప్రీంకోర్టు మాజీ జడ్జ్ జస్టిస్ ఆధ్వర్యంలో వేసిన జ్యుడీషియల్ కమిషన్ సైతం ప్రాజెక్టును సందర్శిస్తుందని మంత్రి అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం మేరకు తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీని తప్పనిసరిగా నిర్మిస్తామని మంత్రి పేర్కొన్నారు. అనంతరం భూపాల్ పల్లి జిల్లాలో ఉన్న అన్నారం(సరస్వతి) బ్యారేజీ సందర్శనకు మంత్రి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఈ.ఎన్.సి జనరల్ జి.అనిల్ కుమార్, ఎస్.ఈ.ఎం. కరుణాకర్, ఈ.ఈ. సర్దార్ ఓంకార్ సింగ్, ఇతర నీటీ పారుదల అధికారులు, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెస్టారెంట్ బార్‌లో మున్సిపల్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

-పలు రెస్టారెంట్లలో స్వాధీనం చేసుకున్న కుళ్ళిన పదార్థాలు
- నాణ్యమైన ఆహారాన్ని విక్రయించాలి
-మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



**పెద్దపల్లి టౌన్ జూన్ 07 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలో రెండో రోజు బార్ అండ్ రెస్టారెంట్లను మున్సిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని విక్రయించాలని యజమానులకు సూచించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ వర్షాకాలంలో హెూటల్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు రెస్టారెంట్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు దోమలు ఈగలు రాకుండా జాగ్రత్త వహించలని అలాగే కుళ్లిన ఆహార పదార్థాలు నిలువ ఉంచకుండా ప్రతిరోజు శుభ్రమైన ఆహారాన్ని కస్టమర్లకు విక్రయించాలని అన్నారు అలాగే స్వచ్ఛమైన మంచినీటిని ప్రజలకు అందించాలన్నారు హెూటల్లో వ్యర్థ పదార్థాలను నిలువ ఉంచరాదని ప్రతిరోజు మీ వద్దకు వచ్చే మా మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి అందించాలని మీ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు హెూటల్ యజమానులు నాణ్యమైన ఆహారాన్ని అందించని ఎడల వారిపై జరిమానాలు మరియు శాఖపరమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు పలు రెస్టారెంట్లలో స్వాధీనం చేసుకున్న కుళ్లిన వ్యర్థాలను మున్సిపల్ సిబ్బంది పాతిపెట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ సంపత్ కుమార్ జూనియర్ అసిస్టెంట్లు డి.రమాకాంత్ ఆర్.సురేందర్ సానిటరీ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి వార్డ్ ఆఫీసర్ లక్ష్మీనరసయ్య మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలి

నకిలీ విత్తనాల విషయంలో రైతులను అప్రమత్తం చేయాలి
ఎమ్మార్పీ కి మించి విత్తనాలు అమ్మితే చర్యలు తీసుకోవాలి
సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత



**మహబూబాబాద్ /గార్ల /జూన్ 7/అక్షరం న్యూస్...**

కల్తీ విత్తనాలు, ఎరువుల విక్రయాలు అరికట్టి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని సిపిఐ పార్టీ అనుబంధ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గార్ల సహకార పరపతి సంఘం సీఈఓ సింగు వెంకటేశ్వర్లు కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గార్ల మండల వైస్ ఎంపీపి కట్టెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇప్పటికే వ్యవసాయ సీజన్ ప్రారంభం అయిందని,అయినప్పటికీ కూడా రైతులకు సబ్సిడీ పైన విత్తనాలు,ఎరువులు అందించడంలో ప్రభుత్వ అధికారులు విఫలమైనారని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కల్తీ లేని ఎరువులు,విత్తనాలను అందించి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, రైతు సంఘం గార్ల మండల అధ్యక్షుడు రాగం రమేష్, జనార్ధన్, భీముడు, సత్యనారాయణ,పురుషోత్తం, భాగం లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు నిల్, అమ్మకాలు ఫుల్...

అనుమతులు లేకుండా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న వారిపై
క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
విద్యను వ్యాపారం చేస్తున్న గార్ల నిర్మల స్కూల్ యాజమాన్యం
నిర్మల స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి
మాగం లోకేష్,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు



**మహబూబాబాద్ /గార్ల /జూన్ 7/అక్షరం న్యూస్...**

మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలోని స్థానిక నిర్మల ప్రయివేట్ పాఠశాల యాజమాన్యం పుస్తకాలు, ఫీజులు, యూనిఫామ్, పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల ను దోపిడీ చేస్తుందని, పాఠ్యపుస్తకాల పేరుతో వేలాది రూపాయలు ముక్కుపిండి వసూలు చేస్తున్న నిర్మల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాగం లోకేష్ డిమాండ్ చేశారు.విద్యను వ్యాపారం చేస్తున్న ప్రయివేట్ విద్య సంస్థల గుర్తింపుని రద్దుచేయాలని అన్నారు.ప్రభుత్వ జివో లెక్క చెయ్యకుండా పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్ , పెన్నులు మొదలగునవి అన్ని విక్రయిస్తున్నారని,ఇదేంటి అని అడిగితే మేము ఇంతే అమ్ముతాం అని అంటున్నారని అన్నారు.మండలం లో ఉన్న అన్ని ప్రయివేట్ విద్య పాఠశాలలను ఎంఈఓ, డిఇఓ సందర్శించాలని డిమాండ్ చేశారు.విద్యను వ్యాపారం చేస్తూ లక్షల రూపాయలు తల్లిదండ్రుల నుండి వసులు చేస్తూ విద్యార్థుల జీవితాలతో చేలగాటం ఆడుతున్నారని లోకేష్ అన్నారు. అనుమతులు లేకుండా పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న నిర్మల పాఠశాల యాజమాన్యం పై తక్షణమే చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను కోరారు.

## ప్రతి శుక్రవారం డ్రై డే విధానం పాటించాలి...

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ కాన్పులు చేయాలి
మాతృ మరణాలు, శిశు మరణాలు తగ్గించాలి
డాక్టర్ బి. కళావతి బాయి,జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాకాధికారి



**మహబూబాబాద్ /గార్ల /జూన్ 7/అక్షరం న్యూస్...**

వైద్య ఆరోగ్యశాఖలో క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది, స్టానిక గ్రామ పంచాయతీ సిబ్బంది తో కలిసి ప్రజలకు ప్రతి శుక్రవారం డ్రై డే విధానం పాటించేలా అవగాహన కలిగించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి కళావతి బాయి పేర్కొన్నారు.మహబూబాబాద్ జిల్లాలోని ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు గ్రామాన్ని సందర్శించి మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తప్పనిసరిగా ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.స్టానిక గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి మురుగు గుంతలను పూడ్చివేయాలని, నీరు ఎక్కువగా నిల్వవున్న కుంటలలో ఆయిల్ బాల్స్ కానీ, కిర్సనాయిల్ గాని, వేయాలని కొబ్బరిబొండాలు, పాడై పోయిన టైర్లు, మొదలగువాటిని ఇంటి చుట్టూ ప్రక్కల వుంచకుండా చూడాలని పేరుకొన్నారు. జ్వరం తో బాధపడుతున్న వారికి రక్తపూతలు తీయాలనీ రానున్న వర్షాకాలము లో అంటూవ్యాధులు ప్రబలకుండా చూసుకోవడానికి ముందస్తు ప్రణాలికలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశాలు జారీచేశారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి కేంద్రం పరిధిలో సాధారణ కాన్పులను చేయాలని వైద్యాధికారికి మరియు స్టాఫ్ నర్సుకు ఆదేశించారు. సి సెక్షన్ కాన్పులను తగ్గించుటకై వైద్య ఆరోగ్య సిబ్బంది తల్లుల సమావేశంలో గర్భిణీ స్త్రీలకు మరియు వారి బంధువులకు సాధారణ ప్రసవాల వలన చేకూరే ప్రయోజనాలను వివరించాలని పేర్కొన్నారు. రానున్న వర్షాకాలము సీజన్ లో సిబ్బంది అందుబాటులో వుండాలని ప్రతి గర్భిణి స్త్రీ ని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం కొరకు ప్రోత్సహించాలని ఆమె పేరుకొన్నారు. మాతృ మరణాలు, శిశు మరణాలు జరగకుండా చూడాలని, ఆరోగ్య కేంద్ర పరిధిలో జరుగుతున్న గర్భస్రావాల పైన నిఘా ఉంచాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న టిబి స్పూటం క్యాంప్ ను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి , జిల్లా ఉప మాస్ మీడియా అధికారి కొప్పుప్రసాద్, ఎంపిహెచ్ఈఓ బిక్షపతి, ఇన్చార్జి డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ,స్టాఫ్ నర్సులు, ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ -07 అక్షరం న్యూస్**

లోక్ సభ సాధారణ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.లోక్ సభ ఎన్నికల విధుల్లో జిల్లా అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉండడం వలన ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా నిర్వహించబడలేదని, ప్రస్తుతం ఎన్నికల ప్రక్రియ ముగిసినందున తిరిగి ఈ నెల 10న సోమవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించి ప్రజావాణిలో తమ అర్జీలను అందించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## మెరుగైన సమాజ నిర్మాణం మహనీయుల ఆశయ సాధన

**పెద్దపల్లి టౌన్ జూన్ 07 అక్షరం న్యూస్**

ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ నెంబర్ 542 ఆద్వర్యంలో జూన్ 9వ తేదిన ఈ ఆదివారం రోజున ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు భోజన వసతితో కూడిన మేధావులతో మేధోమధన కార్యక్రమాన్ని గాయత్రి జూనియర్ కళాశాల పెద్దపల్లిలో నిర్వహించటం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ప్రముఖ వ్యక్తులుగా మేధావులు రావటం జరుగుతుందని సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు లింగమల్ల శంకర్ అన్నారు ఈ సమావేశంలో పాల్గొన్నవారికి మెరుగైన సమాజ నిర్మాణం కోసం మహనీయుల ఆశయ సాధన కోసం సొసైటీ నిర్వహించే కార్యక్రమాలపై లక్ష్యాలపై చక్కటి అవగాహన రావటం జరుగుతుందని ఆత్మీయ భోజన వసతి సౌకర్యాలు మా ఏసియు కళాకారులతో ఆట పాట ఆనందదాయకంగా వుంటుందని కావున ప్రతి ఒక్కరూ ఈసమావేశం తనదిగా భావించి వందలాది మంది తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శుక్రవారం నిర్వహించిన పెద్దపల్లి ప్రెస్ క్లబ్లో విజ్ఞప్తి చేశారు ఈకార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు లింగమల్ల శంకర్ సొసైటీ నాయకులు కే.వెంకటస్వామి క్యాదాసి రాజేశం పి.వెంకటేశం బి.రాజన్న తిరుపతి సీనియర్ అంబేద్కరిష్టు మామిడిపల్లి బాపన్న సందీప్ రవి స్వామి దినేష్ రాజేందర్ మొదలైన వారు పాల్గొన్నారు




## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట




**సూర్యాపేట/నేరేడుచర్ల/జూన్ 07 (అక్షరం న్యూస్):-**

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలోభాగంగా జిల్లా సెక్టోరియల్ అధికారులు వై రాంబాబు, పి జనార్ధన్ ఎంఈఓ పానుగోతుచత్రునాయక్ తో కలిసి నేరేడుచర్ల మున్సిపాలిటీ నందు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు నేతృత్వంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులునిర్వహిస్తున్న "బడిబాట ర్యాలీ"లో పాల్గొన్నారు ఇట్టి ర్యాలీ సందర్భంగా సెక్టోరియల్ అధికారి వై రాంబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయని ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదును గణనీయంగా పెంచాలని కోరారు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్న ఉపాధ్యాయుల బోధనతోపాటు విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా రెండు జతల యూనిఫార్మ్ పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు మరియు పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనం రాగి జావ డిజిటల్ విద్యాబోధన వంటి పలు సదుపాయాలు సౌకర్యాలు ప్రభుత్వం అందిస్తుందని ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు కార్యక్రమంలో నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధి ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంలు వి రమేష్ దీప్లా నాయక్ కె అనసూర్య ఉపాధ్యాయులు పిపద్మావతి సైదులు రషీద్ శౌరి వెంకటేశ్వరరావు అన్నపూర్ణ ప్రభాకర్ రెడ్డి మాధవి భవాని స్రవంతి శ్రీనివాసరావు రవి కృష్ణ ప్రసాద్ శ్రీధర్ మజీదబేగం ప్రసాద్ మాధురి విజయ అన్నపూర్ణ భూదేవి తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ నుండి బీజేపీలో భారీ చేరికలు

### యువతకు అవకాశాలు కల్పిస్తాం: డాక్టర్ రాణా ప్రతాప్ రెడ్డి



**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ జూన్ 7 అక్షరం న్యూస్/**

నియోజవర్గంలో రానున్న గ్రామపంచాయతీ మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరఫున యువతకు పెద్ద ఎత్తున అవకాశం కల్పిస్తాం.డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గం పట్టణంలో 3వార్డ్ వల్లబ్ నగర్ కు చెందిన యువకులు మహిళలు పెద్ద ఎత్తున బి ఆర్ఎస్ పార్టీ నుండి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డిఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి వరంగల్ జిల్లా బిజెపి నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గాని, నర్సంపేట నియోజకవర్గంలో గాని యువతకు కేవలం భారతీయ జనతా పార్టీ మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నది రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో యువతకు పెద్దపీట వేస్తామని, ఎలాంటి మచ్చలేని సేవా దృక్పక%శీ% కలిగి ఉండేవారిని ప్రజా ప్రతినిధులు గా తయారు చేస్తామని నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి లో క్రియాశీలక పాత్ర పోషిస్తామని తెలియజేయడం జరిగింది.పార్టీలో చేరిన తప్పెట్ల సతీష్ మాట్లాడుతూ.... నర్సంపేట పట్టణంలో పార్టీని బలోపేతం చేయడానికి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచడానికి అహర్నిశలు కృషి చేస్తూ ముందుకు వెళ్తామని తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో..... నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు, మహబూబాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ అధ్యక్షులు 4వ వార్డ్ కౌన్సిలర్ శీలం రాంబాబు గౌడ్ , 3వ వార్డు కౌన్సిలర్ బానోత్ వీరన్న ,నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూర్ సందీప్ యువ మోర్చా నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ కొంకిసా విగ్నేష్ గౌడ్,బూత్ అధ్యక్షులు నాగేందర్, ఠాకూర్ ప్రతిక్ష సింగ్, చిలువేరు అన్వేష్, కుసుమ భవాని శంకర్, సోషల్ మీడియా నర్సంపేట ఇన్చార్జ్ సామల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## గ్రూప్ -1 పరీక్షకు అభ్యర్థులు సకాలంలో హాజరు కావాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ -07 అక్షరం న్యూస్**

జూన్ 9న ఆదివారం ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం 1-00 గంట వరకు నిర్వహించు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సకాలంలో, ముందస్తుగా పరీక్ష సెంటర్లకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారుఉదయం 9-00 గంటల నుండి 10-00 వరకు పరీక్షా సెంటర్ లోనికి అనుమతి ఉంటుందని, 10 గంటల సమయం దాటిన తర్వాత ఎట్టి పరిస్థితిలో అనుమతి ఉండదని, అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి పరీక్షా సమయానికి ముందస్తుగా వచ్చి ప్రశాంతంగా పరీక్ష రాయాలని, అభ్యర్థులు తమ వెంట ఒరిజినల్ హాల్ టికెట్ తో పాటు ఒరిజినల్ వ్యాలిడిటి ఫోటో ఐ.డి. గుర్తింపు కార్డ్ తీసుకొని రావాలని సూచించారు.బయోమెట్రిక్ 9-30 గంటల నుండి ప్రారంభించబడునని, అభ్యర్థులు బయోమెట్రిక్ వేయకుండా పరీక్షా కేంద్రం వదిలి వెళ్లరాదని, అభ్యర్థులు చేతి వేళ్ళపై ఎలాంటి మెహంది, టాటూలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరిక్షకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు వెళ్లే ముందు తమ హాల్ టికెట్ పై పాస్పోర్ట్ సైజ్ ఫోటోను తప్పనిసరిగా అతికించాలని, ఈ ఫోటో 3 నెలల లోపు దిగినదే అయి ఉండాలన్నారు. హాల్ టికెట్ పై ఫోటో అతికించకపోతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడరని, ఈ నిబంధనను హాల్ టికెట్ లో పొందు పరిచినట్లు కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో 14 పరీక్షా కేంద్రాలలో 6098 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, పరీక్షా కేంద్రాల్లోకి వెళ్ళే సమయంలో క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపనున్నందున అభ్యర్థులు ఆభరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ ఫోన్ లు, చేతి గడియారాలు వెంట తీసుకొని రావద్దని, పరీక్షా కేంద్రములోకి వెళ్ళిన అభ్యర్థి పరిక్షా సమయం ముగిసేంతవరకు పరీక్షా కేంద్రం వదిలి వెళ్ళుటకు అనుమతించబడరని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఉద్యోగ అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలి....!

### జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళ.
### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.




**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జూన్ - 07 (అక్షరం న్యూస్):**

నిరుద్యోగ యువతి యువకులు క్రింద ఇవ్వబడిన గూగుల్ లింక్ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలి. https://me-qr.com/z0s8PfJt ఈ మేరకు జిల్లా ఎస్పీ ఒక ప్రకటన జారీ చేశారు.డ్రగ్ ఫ్రీ జిల్లాగా తీర్చిదిద్దేందుకు విలాసాలకు అలవాటైన యువత దృష్టి మళ్లించేందుకు విన్నూత కార్యక్రమాలు చేపడుతున్నామని అందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఈ నెల 13-06-2024 రోజున సిరిసిల్ల పట్టణ పరిధిలోని కల్యాణ లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో సుమారు 60 కి పైగా కంపెనీల సహాయంతో 1000 పైగా ఉద్యోగ అవకాశాలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, జిల్లాలోనిపదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, బీటెక్, ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతి యువకులు క్రింద ఇవ్వబడిన లింక్ https://me-qr.com/z0s8PfJt లో పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు.జిల్లాలోని నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు అందిపుచుకోవడానికి ఇది ఇక సువర్ణావకాశం అని ఎస్పీ తెలిపారు.అనంతరం జాబ్ మేళ కి సంబంధించిన పోస్టర్ ని అధికరులతో కలసి ఆవిష్కరించారు.



# క్రీడలతో మానసిక ఉల్లాసం....!

**యుద్ధ ప్రాతిపదికన మినిస్టేడియం పనులు.**
**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జూన్ - 07 (అక్షరం న్యూస్):**

క్రీడాలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం ఉంటుందని ప్రభుత్వ విప్ ,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.. శుక్రవారం వేములవాడ పట్టణంలో ప్రెస్ క్లబ్ సౌజన్యంతో సాయి క్రికెట్ టీం వారి ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లా స్థాయి మెగా క్రికెట్ పోటీలను ప్రభుత్వ విప్ ప్రారంభించారు.. వారు మాట్లాడుతూ జిల్లాస్థాయి క్రికెట్ పోటీలకు ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలిపారు..గ్రామాల్లో గతంలో కబడ్డీ కోకో వాలీబాల్ వంటి క్రీడలను ఆడే వాళ్ళమన్నారు.. నేడు ఆధునిక ప్రపంచంలో క్రికెట్ విశ్వవ్యాప్తంగా అందరూ ఆదరిస్తున్నారని అన్నారు.. క్రీడలు ఆడటడం వలన సమస్యలను అధిగమించే ఒక శక్తి ఏర్పడుతుంది,క్రీడాకారుల మధ్య ఒక స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందన్నారు..యువత గ్రామాల్లో క్రికెట తో పాటు ఇతర క్రీడల్లో రాణించాలని అన్నారు.. మన ప్రాంతంలోని క్రీడాకారులకు ఉపయోగపడేల అసంపూర్తిగా ఉన్న మిని స్టేడియాన్ని యుద్ధ ప్రతిపాదికన త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామన్నారు..గత కాంగ్రెస్ పార్టీ హయంలో నిధులు మంజూరు అయ్యాయన్నారు..మినీ స్టేడియంలో క్రీడాకారులకు అవసరమైన క్రీడ సామాగ్రిని అందుబాటులోకి తెస్తాం అన్నారు.. వేములవాడ పట్టణ యువకులకు క్రికెట్ ఆడటానికి మైదానం కావాలంటే మర్రిపెల్లి ప్రాంతంలో మైదానానికి స్థల పరిశీలన జరుగుతుందన్నారు..ప్రభుత్వంఅన్ని గ్రామాల్లో ఓపన్ జిమ్ లను ఏర్పాటు చేస్తుందన్నారు..దేశ భవిష్యత్తు నేటి యువత చేతిలో ఉందని చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్,గంజాయి రహిత రాష్ట్రంగా మారుస్తోందన్నారు... క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందన్నారు.

## ఆదివాసి ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి ఉత్సవాల్లో పాల్గొన్న డిసిసి అధికార ప్రతినిధి





**వరంగల్ జిల్లా /ఖానాపురం మండలం/ జూన్ 7 అక్షరం న్యూస్ /**

మండలంలోని అశోక్ నగర్ గ్రామంలోపెద్దమ్మ తల్లి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ డీసీసీ అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు అశోక్ నగర్ గ్రామంలో కోయకుల ఆదివాసి ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి పూజా కార్యక్రమంలో పాల్గొన్నకాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కల్లపల్లి రవీందర్ రావు పెద్దమ్మ తల్లి ని దర్శించుకున్న రవీందర్ రావు మాట్లాడుతూ ఆదివాసిల అందరికీ అశోక్ నగర్ గ్రామ ప్రజలందరికీ పెద్దమ్మ తల్లి దయ దక్షిణాలతో ఆశీర్వాదంతో ఈ ప్రాంత ప్రజలంతా ఆయురారోగ్యంగా ఉండాలని సుభిక్షంగా ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నాను అన్నారు. ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి సంక్షేమం కొరకు నర్సంపేట శాసనసభ్యులు మాధవ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి దేవుడి ఆశీస్సులు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్ గౌడ్ కోయ కుల సంఘం దొర వట్టం పేరుమన్న కొట్టెం నర్సయ్య మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపని మాజీ వార్డ్ మెంబర్ పొనుగోటి ప్రవీణ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుస మునేందర్ గ్రామ శాఖ ఉపధ్యక్షులు ముసుకు మోహన్ రెడ్డి గ్రామ కార్యదర్శి కర్ల రాజేందర్ యూత్ కార్యదర్శి దొడ్ల మురళి బీసీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు కదురు సారయ్య ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు జాడి వెంకటేష్ గ్రామ కార్యదర్శి ఈసం నర్సయ్య బొంపల్లి అనిల్ దొడ్ల కిరణ్ లక్ష్మణ్ ఇరుప వీరస్వామి గట్టి రవి చెరుప శ్రీకాంత్ వజ్జ శ్రావణి ఆదివాసి కుల సంఘం పెద్దలుతదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# మోడీ మోసాలపై నిరంతరం పోరాడుతాం.

**-దేశంలో మోడీ ఇమేజ్ తగ్గింది**
**-యువశక్తిని నిర్వీర్యం చేసిన బీజేపీ**
**-కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేశాం**
**-కాంగ్రెస్ ను గెలిపించిన ప్రజలందరికి కృతజ్ఞతలు**
**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావు**



**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 7 అక్షరం న్యూస్**

నరేంద్ర మోడీ మోసాలపై కాంగ్రెస్ ఆద్వర్యంలో ప్రజల పక్షాన పోరాడుతామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. పెద్దపల్లిలో శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. 10ఏళ్ల పాలనలో దేశంలోని సామాన్య ప్రజలకు ప్రధానిగా మోడీ ఏం చేశారని ప్రశ్నించారు. ఏడాదికి 2 కోట్లు ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ యువతను మోసం చేశారని విమర్శించారు. యువశక్తిని నిర్వీర్యం చేసిన బీజేపీకి దేశంలో ఆదరణ తగ్గిందని అన్నారు. రాహుల్ గాంధీ యాత్ర ద్వారా చేసిన పోరాటం ఫలించిందన్నారు. రాహుల్ భావి భారత ప్రధాని కావడం ఖాయమన్నారు. సార్వత్రిక ఎన్నికల ముందు బీజేపీ అయోధ్య రామ మందిరం నిర్మాణం, అక్షింతల పేరిట ప్రజలను మతం పేరుతో ఆకర్షించేందుకు కుట్ర చేసి లబ్ధి పొందారని దుయ్యబట్టారు. ప్రధానిగా మోడీ దేశ ప్రజలకు చేసిన మేలు ఏంటిదో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీ ఆర్ ఎస్ పూర్తిగా ఉనికిని కొల్పోయిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమికి ప్రజలు మద్దతు తెలిపారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో దేశంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని జోస్యం చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తామని భరోసా ఇచ్చారు. పెద్దపల్లిలో త్వరలోనే బైపాస్ రోడ్డు నిర్మాణానికి అనుమతులు తెచ్చి భూసేకరణ, రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేశాం.

ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో 165 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 2762 మంది రైతుల నుంచి రూ. 392.26 కోట్ల విలువ చేసే 17,87,101 క్వింటాళ్ల ధాన్యం కొన్నట్లు ప్రకటించారు. కొన్న 3 రోజుల్లోనే ధాన్యం డబ్బులు చెల్లించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఇప్పటివరకు 26,852మంది రైతులకు రూ . 364.33 కోట్లు చెల్లించినట్లు పేర్కొన్నారు. నూరు శాతం కొనుగోళ్లు పూర్తి చేసి 93 శాతం చెల్లింపులు చేశామన్నారు. గృహావసరాలకు ఉచితంగా ఇసుక తీసుకెళ్ళేలా ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని గుర్తు చేశారు. పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీ గెలుపుకు సహకరించిన ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ వంశీకి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధిక ఉత్పత్తి సాధించినందుకు అభినందనలు

రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూన్ 07 అక్షరం న్యూస్ :

రామగుండం డివిజన్ ఓసిపి2 లో అధిక ఉత్పత్తి సాధించినందుకు బ్లాస్టింగ్ ఉద్యోగులను, సూపర్వైజర్ లను శుక్రవారం ఓసిపి 2 మేనేజర్ రామారావు అభినందనలు తెలిపి ప్రొడక్షన్ లింక్ స్పెషల్ బోనస్, 15 గ్రాముల సిల్వర్ కాయిన్, స్వీట్ బాక్స్ అందజేయడం జరిగింది. అందరూ కలిసికట్టుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి కంపెనీ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాస్టింగ్ ఇన్చార్జి జయకర్ జయకర్, సేఫ్టీ ఆఫీసర్ ఆసిఫ్, పర్సనల్ మేనేజర్ మురళి, నాగేశ్వరావు ,ఐ ఎన్ టి సి నాయకులు బత్తుల రమేష్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ వెంకటేశం, హెడ్ ఓవర్మెన్ తహర్, బ్లాస్టింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.




## ప్రైవేట్ హాస్పిటల్స్ ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ తీసుకోవాలి...!

### కలెక్టర్ అనురాగ్ జయంతి.

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జూన్ - 07 (అక్షరం న్యూస్):**



ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలోని అన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యం తప్పనిసరిగా రాష్ట్ర అగ్ని మాపక శాఖ నుంచి ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ తీసుకోవాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మొత్తం 144 ప్రైవేట్ హాస్పిటల్స్ ఉన్నాయని వెల్లడించారు. ఆయా దవాఖానల్లో ఫైర్ సేఫ్టీ పరికరాలు ఏర్పాటు చేసుకున్న వారందరూ తప్పనిసరిగా అగ్నిమాపక శాఖ వెబ్సైట్ https://fire.telangana.gov.in లో తమ హాస్పిటల్ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.ఆన్లైన్ లో వివరాలు నమోదు చేసిన అనంతరం అగ్ని మాపక శాఖ వారితో ఫైర్ సేఫ్టీ ఆడిట్ చేయించుకొని ఫైర్ శాఖ ద్వారా ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## పిడుగుపాటుకు కాడి ఎద్దు మృతి



ఓదెల/ పెద్దపల్లి జూన్ 07

(అక్షరం న్యూస్) ఓదెల గ్రామానికి చెందిన చింతం వెంకటస్వామి ఎద్దు గురువారం రాత్రి పిడుగు పడి కాడి ఎద్దు మృతి చెందింది ఈ సందర్భంగా రైతు వెంకటస్వామి మాట్లాడుతూ గత నెల రోజుల క్రితమే 1,20, లక్ష ఇరవై వేలు పెట్టి రెండు ఎడ్లను కొనుగోలు చేయడం జరిగిందని ఇంతలోనే పిడుగు పడి ఒక ఎద్దు మృతి చెందిందని కన్నీరు పెట్టుకున్నారు దాదాపు 60 వేల నష్టం జరిగిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు మళ్లీ కాడీ ఎద్దును కొని ఎందుకు దాదాపు 70 నుండి 80 వేలు అవుతుందని ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు

## ప్రతి ఒక్కరూ తడి పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలి : బీజేఎంసీ కమిషనర్ శరత్‌చంద్ర



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 06 / అక్షరం న్యూస్ : ప్రతి ఒక్కరూ తడి పొడి చెత్తను వేరుచేసి సేకరించేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. శుక్రవారం కార్పోరేషన్ పరిధిలోని 6, 7 వ డివిజన్లలో స్వచ్ఛ ఆటో డ్రైవర్లతో కలిసి పరిశీలించారు. అనంతరం రోడ్లపై నిర్వహిస్తున్న స్వీపింగ్ పనులను కమిషనర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో నుంచి చెత్త సేకరించే క్రమంలో తడి పొడి చెత్తలను వేరు చేసి ఇవ్వాలన్నారు. ఈ మేరకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, శానిటరీ జవాన్లు సురేష్, లక్ష్మి నారాయణ, రాము, స్యాట్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## సన్‌సిటీలో హార్వెస్టింగ్ పిట్‌ల నిర్మాణం




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 07 / అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో సన్‌సిటీ డీ బ్లాక్, పీ అండ్ టీ కాలనీ, మజీద్‌ల వద్ద హార్వెస్టింగ్ పిట్ నిర్మాణానికి బీజేఎంసీ సోషల్ వర్క్ అసోసియేషన్ అధ్యక్షులు నదీమ్, నరేందర్‌బాబులు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ దినోత్సవాన్ని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. హార్వెస్టింగ్ పిట్‌లు నీటిని సంరక్షించడానికి, స్థిరమైన జీవనాన్ని ప్రోత్సహించడానికి సులభమైన ఇంకా శక్తివంతమైన మూలమన్నారు. వర్షపు నీటి ప్రవాహాన్ని సేకరించడం ద్వారా మనం బయటి నీటి వనరులపై ఆధారపడటాన్ని తగ్గించుకో వచ్చున్నారు. ముఖ్యంగా పొడి సీజన్లలో సమాజానికి, చుట్టుపక్కల పర్యావరణ వ్యవస్థకు ప్రయోజనంచేకూర్చే భూగర్భజల స్థాయిలను పెంచడంలో సహాయపడుతుందన్నారు.

## బడిబాటతో చిన్నారులు చదువుకునేందుకు అవకాశం : మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 07 / అక్షరం న్యూస్ : చిన్న వయస్సులో పిల్లలను బడికి పంపించి వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నార్సింగి మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, కౌన్సిలర్ పద్మ వీరరెడ్డిలు అన్నారు. శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని మున్సిపాలిటీలోని మంచిరేవుల ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని పిల్లలను పాఠశాలల్లోచేర్పించాలంటూ ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం చొరవతో పని చేస్తుందన్నారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్య బోధన చేస్తారని, ఈ మేరకు విద్యార్థులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, రాములు, మాజి వార్డ్ సభ్యులు దామోదర్ రెడ్డి, శ్రీరాములు, గండయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యూటర్న్ సమస్యను పరిష్కరించిన ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కిరణ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 07 / అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డినగర్ లో యూటర్న్ సమస్యతో బాబుల్ రెడ్డి నగర్ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, సమస్యను పరిష్కరించాలని రాజేంద్రనగర్ ట్రాఫిక్ సీఐ కిరణ్ కుమార్ ను నవయువ యూత్ క్లబ్ ఉపాధ్యక్షులు రమేష్‌రెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం సమస్యను సీఐ పరిష్కరించారు. ఈ సందర్భంగ రమేష్‌రెడ్డి మాట్లడుతూ స్థానికంగా యూటర్న్ లేక వాహనదారులు కిలోమీటర్ మేర తిరిగి వెళ్తున్నారని అన్నారు. ఈ విషయాన్ని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో ఆయన సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించినట్లు వివరించారు. ఈ మేరకు సీఐకి రమేష్ రెడ్డి దన్యవాదాలు తెలిపారు.

## ఉద్యోగ విరమణ పొందిన ప్రభుదాసుని సన్మానించిన సిపిఎం మండల కమిటీ ..



ఖమ్మం /తల్లాడ జూన్ 7 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలో గత కొన్నేళ్లుగా విద్యుత్ శాఖలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ప్రభుదాసుని ఆయన స్వగ్రామం కల్లూరు మండలం ముత్తగూడెం లో జరిగిన సన్మాన సభలో సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుదాసు గారు ఉద్యోగరీత్యా నిజాయితీ నిబద్ధతతో తల్లాడ మండలంలో పనిచేసి ప్రభుత్వం తనకు కల్పించిన బాధ్యతను సేవగా గుర్తించి పనిచేసే ప్రజల మన్ననలు పొందారు అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు ముచ్చింతల చెన్నయ్య పార్టీ సభ్యులు అమరపుడి భవాని ఎల్లారావు రేగళ్ల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు

## కృత్రిమ గర్భధారణ ద్వారా ఆడదూడ జననం



ఓదెల/ పెద్దపల్లి జూన్ 07(అక్షరం న్యూస్)

ఓదెల గ్రామానికి చెందిన చింతం మొగిలి సంబంధించిన ఆవుకు గోపాలమిత్ర గోపతి ప్రవీణ్ ద్వారా కృత్రిమ గర్భధారణ వేయించగా మొట్ట మొదటగా మండల కేంద్రానికి చెందిన చింతం మొగిలి ఆవుకు సెక్స్ సెమెన్ వేగా గురువారం ఆడ దూడ జన్మించిందని రైతు ఆనందం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా భూపాలమిత్ర గోపతి ప్రవీణ్ మాట్లాడుతూ పాడి రైతులకు చక్కటి అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు సేక్స్ సెమెన్ ద్వారా 90% వరకు ఆడ దూడలు జన్మిస్తాయని ఒక సెక్స్ సెమెన్ వీర్యం స్ట్రా ధర కేవలం 675 రూపాయలుగా నిర్ధారణ చేయడం జరిగిందని రైతుల వాటగా 250 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని ప్రభుత్వం నుండి 425 రూపాయలు సబ్సిడీ ఉంటుందని తెలిపారు ఈ సెక్స్ సెమెన్ అన్ని గోపాలమిత్ర కేంద్రాల వద్ద అందుబాటులో ఉంటుందని పాడి రైతులు ఒకటి నుండి మూడు ఈతలలోపు ఆవులకు గేదెలకు ఎదలో ఉన్నప్పుడు కృత్రిమ గర్భధారణ వేయించుకోగలరని ఆయన తెలియజేశారు

## మృతురాలి కుటుంబానికి చేయూత



హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 07(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన బొల్లంపల్లి వజ్రమ్మ ఇటీవల మరణించారు. శుక్రవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ వారి కుటుంబాన్ని పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారికి బియ్యం, నిత్యవసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ది వసంత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఆపదలో ఉన్నవారికి తమ ట్రస్ట్ ద్వారా చేయూత అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ గుప్తా, మహిళా అధ్యక్షురాలు చిదురాల స్వరూప, పొన్నాల మురళి, బెల్లంపల్లి రాజయ్య, చల్లూరి ఎల్లయ్య, గుళ్ళ పూర్ణచందర్, సట్ల మధు, స్వర్ణలత, స్నేహలత,అంబాల రాజ్ కుమార్, బొల్లంపల్లి కాంతారావు, రంగు మణిదీప్, నాగరబోయిన నాగరాజు, బెల్లంపల్లి రంజిత్, లంకలపల్లి అనిల్, జనగాం బిక్షపతి, జక్కుల మచ్చగిరి,బరిగే సంపత్, గాజు రాజు తదితరులు ఉన్నారు.

## కష్టపడి చదువుకునే విద్యార్థులకు అండగా ఉంటాం : మణికొండ మున్సిపాలిటీ చైర్మెన్ కే.నరేందర్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 07 / అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ పరిధిలో కష్టపడి చదువుకునే విద్యార్థులకు అండగా ఉంటానని మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ కే.నరేందర్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలం గూడూరుకు చెందిన కే.బాలు బతుకుదెరువు నిమిత్తం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీ అపార్టుమెంట్‌లో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. బాలు కూతురు కే.వాణి మణికొండ జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్‌లో చదువుకొని ఇటివల ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో 9.5 జీపీఏతో పాసైంది. కాగా కాలేజీలో చదువుకోవ డానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండటంతో విషయం తెలుసుకున్న వైస్ చైర్మెన్ విద్యార్థిని చదువు కోసం రూ.25 వేల ఆర్థిక సాయం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో కష్టపడి చదువుకునే వారికి అండగా ఉంటామన్నారు. బాగా చదువుకొని మంచి పేరు తెచ్చుకోవాలని వాణికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు సి బీరప్ప, నాయకులు ఈ.నర్సింగ్ రావు, శివరాం రెడ్డి, రంగబాబు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం పక్కాగా గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 07 అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ జారీ చేసిన నిబంధనల ప్రకారం గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష ను పక్కాగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు.

శుక్రవారం జిల్లా నోడల్ అధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా పోలీస్ నోడల్ అధికారి, రీజనల్ కో-ఆర్డినేటర్ తో కలిసి జూన్ 9న నిర్వహించు గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకై నియమించబడిన రూట్ ఆఫీసర్స్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్స్ కి వివిధ స్థాయిలలో ఎవరెవరు ఏమేమి చేయాలి అనే అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూలి, గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పరీక్ష నిర్వహణ సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను ముందుగానే అంచనా వేసి వాటిని పరిష్కరించాలని, జిల్లాలో జూన్ 9న జరుగనున్న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష పకడ్బందీ నిర్వహించేందుకు అధికారులంతా సమన్వయంతో పని చేయాలని అన్నారు. పరీక్ష కంటే ఒకరోజు ముందు రూట్ అధికారులు, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లు, పోలీస్ అధికారులు సంయుక్తంగా ప్రశ్నాపత్రాల తరలింపు రూట్ లను తనిఖీ చేయాలని సూచించారు. ఓఎంఆర్ షీట్ పై ముందుగానే అభ్యర్థి వివరాలు ప్రింట్ అయి వస్తాయని, వాటిని సంబంధిత అభ్యర్థులకే అందించేలా చూడాలని అన్నారు.

పరీక్షా కేంద్రం ప్రాంగణంలో, అదే విధంగా భవనం వద్ద ప్రతి 100 మంది అభ్యర్థులకు ఒక్కరు చొప్పున నియమించబడిన ఐడెంటిటీ అధికారులు, ప్రతి అభ్యర్థిని పూర్తి స్థాయిలో చెక్ చేయాలని, మహిళలను పరిశీలించేందుకు మహిళా సిబ్బంది, ప్రత్యేక కంపార్ట్మెంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.



పరీక్షా కేంద్రం ప్రాంగణంలోకి సెల్ ఫోన్ అనుమతి ఉండదని, అభ్యర్థులు ఎవరు సెల్ ఫోన్ తీసుకుని రావడానికి వీలులేదని , ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బందికి సైతం సెల్ ఫోన్ అనుమతి ఉండదని సూచించారు.

అభ్యర్థుల బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకునేందుకు వీలుగా బయో మెట్రిక్ అటెండెన్స్ కోసం ప్రత్యేక ఇన్విజిలేటర్ లను నియమించామని, ప్రతి అభ్యర్థి బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదు చేయాలని అన్నారు.

పరీక్షా కేంద్రానికి అభ్యర్థులు ఒక రోజు ముందుగా వెళ్లి పరీక్షా కేంద్రాన్ని ధృవీకరించుకోవాలని, బయోమెట్రిక్ హాజరు నమోదు దృష్ట్యా 9 గంటల నుండి పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉంటుందని, ఎట్టి పరిస్థితుల్లో 10 గంటల తర్వాత పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉండదని, అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డు తో పాటు గుర్తింపు కార్డు, బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్ తీసుకొని రావాలని సూచించారు. పరీక్ష ప్రారంభ సమయంలో లాంగ్ బెల్, ప్రతి అరగంట సమయానికి బెల్, చివరి 30 నిమిషాలు ఉన్నప్పుడు అలారం బెల్ మోగే విధంగా ఏర్పాట్లు చేయబడినవని, ఒంటి గంట కు పరీక్ష ముగుస్తుందని, పరీక్ష ముగిసిన తర్వాత అభ్యర్థుల ఓఎంఆర్ షీట్లు తప్పని సరిగా వెనక్కి తీసుకోవాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాన్ని చీఫ్ సూపరింటెండెంట్ అధికారి పూర్తి స్థాయిలో తనిఖీ చేయాలని, ప్రతి హాల్, ప్రాంగణం పూర్తిగా తనిఖీ చేయాలని తెలిపారు. జూన్ 8న ప్రతి పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్, ఇన్విజిలేటర్ లు, సెక్యూరిటి సిబ్బంది, ఐడెంటిటీ అధికారులు, ఇతర సిబ్బందితో సమావేశం నిర్వహించాలని అన్నారు.

ప్రతి పరీక్షా హాల్లో సీటింగ్ అరేంజ్మెంట్ కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి ప్రశ్నపత్రాల తరలింపు పోలీసుల పర్యవేక్షణలో జరుగుతుందని, ప్రతి అంశం సీసీ కెమెరాలో రికార్డు అయ్యే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డి.సి.పి.(అడ్మిన్) రాజు, రీజనల్ కో-ఆర్డినేటర్ డాక్టర్. కె. లక్ష్మీ నర్సయ్య , సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధనవంతుల జాబితాలో ఇద్దరూ ఇద్దరే

- తెలుగు రాష్ట్రాల్లో రిచెస్ట్ ఎంపిలు వారే
- పెమ్మసాని, కొండాల ఆస్తులు అనంతం




హైదరాబాద్,జూన్7( అక్షరం న్యూస్)

మన దేశంలోని కొత్తగా ఎన్నికైన ఎంపీల్లో అందరికన్నా ధనవంతులు తెలుగు రాష్ట్రాల్లోనే ఉన్నారు. లోక్‌సభ ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేసినప్పుడు ఆయా అభ్యర్థులు వెల్లడించిన వివరాల ప్రకారం.. అత్యంత ధనవంతుడిగా గుంటూరుకు చెందిన టీడీపీ నేత పెమ్మసాని చంద్రశేఖర్ నిలిచారు. ఆ తర్వాతి స్థానంలో తెలంగాణకు చెందిన బీజేపీ నేత కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఉన్నారు. తాజాగా ముగిసిన లోక్ సభ ఎన్నికల్లో వీరు ఇద్దరూ గెలవడంతో అత్యంత ధనవంతుడైన ఎంపీగా పెమ్మసాని నిలవగా.. బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రెండో స్థానంలో ఉన్నారు. ఇటీవల జరిగిన ఏపీ ఎన్నికలలో టీడీపీ కూటమి విజయం సాధించింది. 164 అసెంబ్లీ, 21 ఎంపీ సీట్లు కైవసం చేసుకుంది. గుంటూరులో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన పెమ్మసాని చంద్రశేఖర్ గెలవడంతో దేశంలోనే ఆయన అత్యంత ధనిక ఎంపీగా నిలిచారు. ఆయన తన ఆస్తులను రూ. 5,705 కోట్లుగా ఎన్నికల అఫిడవిట్ లో ప్రకటించారు. పెమ్మసాని ప్రొఫెషన్ డాక్టర్. అయితే, ఆయన ఇలా రూ.వేల కోట్లకు ఎలా అధిపతి అయ్యారనేది అందరిలోనూ ఆసక్తిగా మారింది. పెమ్మసాని తన అఫిడవిట్ లో పేర్కొన్న వివరాల ప్రకారం.. తన పేరుపై ఉన్న ఆస్తులు రూ.2 వేల కోట్ల పైచిలుకే. తన భార్య కోనేరు శ్రీరత్న పేరు మీద మరో రూ.2 వేల కోట్ల పైనే ఆస్తులు ఉన్నాయి. కుమారుడు అభినవ్ పేరు మీద దాదాపు రూ.500 కోట్ల ఆస్తులు.. కుమార్తె సహస్రకు మరో రూ.500 కోట్ల దాకా ఆస్తులు ఉన్నట్లు పెమ్మసాని అఫిడవిట్‌లో బయటపెట్టారు. ఇవికాక, రూ.72 కోట్ల విలువైన భూములు, బిల్డింగులు, తన భార్య పేరు మీద రూ.34.82 కోట్ల విలువైన భూములు ఉన్నట్లు పేర్కొన్నారు. ఓ రైతు కుటుంబానికి చెందిన పెమ్మసానికి ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయనేది ఆసక్తిగా మారింది. పెమ్మసాని చంద్రశేఖర్ కు అన్ని ఆస్తులు ఎలా వచ్చాయనే విషయం ఆయనే కొన్ని ఇంటర్వ్యూల్లో చెప్పారు. తెనాలి సమీపంలోని బుర్రిపాలెం సొంతూరు. మధ్య తరగతి కుటుంబంలోనే జన్మించారు. డాక్టర్ కావాలనే ఉద్దేశంతో 1993-94లో ఉస్మానియాలో సీటు సాధించారు. కష్టపడి చదువుకుని విదేశాలకు వెళ్లి.. అక్కడ తన ప్రతిభతో బిజినెస్‌లు చేశారు. 2000 ఏడాదిలో అమెరికాకు వెళ్లి.. జాన్స్ హాప్కిన్స్ యూనివర్సిటీలో ఐదేళ్లపాటు మెడికల్ టీచింగ్ ఫ్యాకల్టీగా ఉండేవారు. తాను సొంతంగా తయారు చేసిన మెడికల్ నోట్స్‌ను తక్కువ ధరకు ఆన్ లైన్‌లో అందించేవారు. అలా ఆదరణ బాగా దక్కింది. అలా యూ వరల్డ్ ఆన్‌లైన్ ట్రైనింగ్ సంస్థను పెమ్మసాని మొదలుపెట్టారు. దీని ద్వారా నర్సింగ్, ఫార్మసీ, లా, బిజినెస్, అకౌంటింగ్ విభాగాల్లో లైసెన్సింగ్ పరీక్షలకు ట్రైనింగ్ ఇచ్చేవారు. పెమ్మసాని ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి ఎన్నారైలకు ఫ్రీగా వైద్య సేవలు అందించేవారు. వైద్య రంగం, దాని అనుబంధ రంగాల్లో అత్యధిక వ్యాపారాలు చేస్తున్నారు. తెలంగాణ నుంచి బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి రూ.4,568 కోట్లతో రెండో ధనిక ఎంపీగా నిలిచారు. ఈయన కొండా వెంకట రంగారెడ్డి మనుమడే కాక, అపోలో హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు ప్రతాప్ సి.రెడ్డికి అల్లుడు. ఈయన 2024 ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న ఆస్తులు కూడా భారీగా పెరిగాయి. తాను గత పదేళ్ల క్రితం అఫిడవిట్ వివరించిన ఆస్తులకు, ఇప్పటికి చాలా పెరుగుదల ఉంది. 2019లో కూడా కొండా ఇదే నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడారు. అప్పటి అఫిడవిట్ లో తన ఆస్తులు రూ.895 కోట్లు అని అఫిడవిట్ లో పేర్కొన్నారు. 2014లో టీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచినప్పుడు తన ఆస్తులను రూ.528 కోట్లుగా వెల్లడించారు. 2019లో పోలిస్తే ఈ 5 ఏళ్ల వ్యవధిలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆస్తుల విలువ 410 శాతం పెరిగినట్లుగా అర్థం అవుతోంది. చేవెళ్ల బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన కొండా విశ్వేశ్వర్ రెడ్డికి అత్యధిక శాతం మెడికల్ రంగంలోనే చాలా పెట్టుబడులు ఉన్నాయి. కొండా విశ్వేశ్వర్ పేరు మీద రూ.1,178.72 కోట్ల ఆస్తులు, ఆయన భార్య సంగీత రెడ్డి పేరు మీద రూ.3,203.90 కోట్ల మేర ఆస్తులు ఉన్నాయి. అపోలో ఆసుపత్రిలోనే ఎకంగా రూ.2,577 కోట్ల విలువైన షేర్లు ఉన్నాయి. చిత్తూరు జిల్లాలో 85 ఎకరాల వ్యవసాయ భూమి, చేవెళ్ల, హైదర్షాకోట్, స్నేహిత హిల్స్‌లో సాధారణ భూములు, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లో కమర్షియల్ భవనాలు వీరికి ఉన్నాయి. ఇంకా మరెన్నో ఆస్తులు ఉన్నాయి.

# పరుగులు పెడుతున్న బంగారం వెండి ధరలు




హైదరాబాద్,జూన్7అక్షరం న్యూస్)

యూఎస్‌లో జాబ్ డేటా తర్వాత పేరోల్ డేటా ఫోకస్‌లోకి రావడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి పరుగు కొనసాగుతోంది. ప్రస్తుతం, ఔన్స్ బంగారం ధర 2,391 డాలర్ల వద్ద ఉంది. మన దేశంలోనూ క్లళెం లేని గుర్రంలా బంగారం పరుగులు పెడుతోంది. ఈ రోజు 10 గ్రాముల ఆర్నమెంట్ బంగారం (24 కేరెట్లు) ధర 770 రూపాయలు, స్వచ్ఛమైన పసిడి (22 కేరెట్లు) ధర 700 రూపాయలు, 18 కేరెట్ల గోల్డ్ రేటు 570 రూపాయల చొప్పున పెరిగాయి. కిలో వెండి రేటు కేవలం 100 తగ్గింది. తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి రేట్లు ఇలావున్నాయి. హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 73,420 వద్దకు; 22 క్యారెట్ల బంగారం ధర 67,300 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర 55,060 వద్దకు చేరింది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్‌లో 96,100 గా ఉంది. ఏపీ, తెలంగాణవ్యాప్తంగా ఇదే ధర అమల్లో ఉంది. విజయవాడలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 73,420 వద్దకు; 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం ధర 67,300 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర 55,060 వద్దకు చేరింది. ఇక్కడ కిలో వెండి ధర 96,100 గా ఉంది. విశాఖపట్నం మార్కెట్‌లో బంగారం, వెండికి విజయవాడ రేటే అమలవుతోంది.

# ప్రజల ఆశను శ్వాసగా చేసుకుని నడవాలి !

హైదరాబాద్,జూన్ 7 అక్షరం న్యూస్)

ప్రజల ఆశను శ్వాసగా చేసుకుని ఎన్‌డిఎ పక్షాలు ఇక దేశం కోసం పనిచేయాల్సి ఉంది. పదేళ్ల కాలం మోడీ పాలన ఒక ఎత్తు..ఈ ఐదేళ్ల కాలం మరో ఎత్తు అన్న విషయం గుర్తించి ముందుకు సాగాల్సి ఉంది. ఇప్పుడే ఎన్‌డిఎ పక్షాలకు అధికారం వచ్చింది. ఉమ్మడిగా పాలించే అవకాశం చిక్కింది. ఈ క్రమంలో వీరంతా దేశం కోసం కఠిన పరిశ్రమ చేయాలి. దేశం ఎన్నో సమస్యలను, సవాళ్లను ఎదుర్కొంటోంది. అవేమీ పరిష్కరించ లేని సమస్యలు కాదు..అవన్నీ కూడా పరిష్కార యోగ్యంగా ఉన్నవే. కాకపోతే చిత్తశుద్ధి పెట్టి పనిచేయాల్సి ఉంది. ప్రధానంగా ఎన్‌డిఎ పక్షాలు ముందుగా దేశం ముందున్న సమస్యలపై చర్చ చేయాలి. తమతమ రాష్ట్రాల్లో క్షేత్రస్తాయిలో పర్యటించి ప్రజల ఆకాంక్షలను తెలుసుకోవాలి. వాటిని ఎన్‌డిఎ వేదికపై పెట్టి చర్చించాలి. ముందుగా ప్రజలు తమంతగా తాము ధైర్యంగా బతకగలిగే పరిస్థితులను తీసుకుని రావాలి. ఇందుకు సంకల్పం కూడా కావాలి. ఎన్నికల్లో గెలిచాం..మరో ఐదేళ్ల తరవాత గెలవడంఎలా అన్న తరహాలో పథకాలతో పోటిపడుతూ పోతే ప్రజలు మరో పార్టీని ఆదరిస్తారని గుర్తించాలి. ఇక ప్రధానంగా ఉచిత పథకాలకు, తాయిలాలకు స్వస్తి పలకాలి. ప్రజలను బిచ్చగాళ్లుగా చేసే పథకాల రచనను మానాలి. ప్రజలు స్వయం శక్తితో బతికేలా చేయాలి. వండివార్చి పెడతామన్న రీతిలో డబ్బుల పందేరం చేసే పద్దతులను మానుకోవాలి. ప్రధానంగా విద్య,వైద్యరంగాలను బలోపేతం చేయాలి. ప్రతి ఒక్కరు సర్కార్ స్కూళ్ల వైపు చూసేలా చేయాలి. కార్పోరేట్ దోపిడీని అడ్డుకోవాలి. వైద్యరంగంలో కూడా విప్లవాత్మక మార్పులు రావాలి. ప్రభుత్వ ఆస్పత్రులు కార్పోరేట్ ఆస్పత్రులను తలదన్నేలా పటిష్టం చేయాలి. ఇందుకు ఎంతైనా ఖర్చు చేయాలి. అలాగే ధరలను అదుపు చేసేందుకు కసతరత్తు చేయాలి. నిరుద్యోగ సమస్యను ప్రధాన అంశంగా తీసుకుని ముందుకు సాగాలి. అదేపనిగా ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే కుట్రలను అడ్డుకోవాలి. విశాక స్టీల్ కావచ్చు..ఎల్‌ఐసి లాంటి సంస్థలను బలోపేతం చేస్తే కొంతయినా నిరుద్యోగ సమస్య తీరుతుందని గుర్తించాలి. కొత్తగా సంస్థలను తీసుకుని రావాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రాధాన్యం ఇవ్వాలి. అవంతేగాకుండా సమస్యలు ఏవైనా పార్లమెంటులో చర్చ జరిగేలా చూడాలి. గత పదేళ్లలో ఏ అంశంలోనూ సమగ్ర చర్చ జరగలేదు. విపక్షాలను పురుగులకన్నా హీనంగా చూశారు. మాట్లాడితే సభనుంచి బయటకు పంపారు. ఈ తరహా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం నుంచి బయటపడాలి. బీజేపీలో ఆత్మవిమర్శ వస్తుందని..ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారని..ప్రజలకు మేలు జరుగుతుందని అంతా భావించేలా చేయాలి. బిజెపి అంటే ఇక్కడ మోడీ అని మాత్రమే గుర్తించాలి. మంచి చేసి ప్రజల మనసులు గెల్చుకోవడం ద్వారా ఎన్నికల్లో గెలవాలన్న భావన లేదా ఆలోచన స్థిరపడాలి. ధరలు తగ్గించడం, ముఖ్యంగా గ్యాస్, పెట్రో ధరలు తగ్గించడం, నిత్యావసరాల ధరలు తగ్గించడం, జిఎస్టీ భారాలపై కోతలు పెట్టడం, బ్యాంకుల వడ్డీ రేట్లు తగ్గించడం, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన చేయడం వంటి విషయాల్లో ఆలోచన చేయడం వంటివి బిజెపి నేతల ఎజెండాలో ప్రధానం కావాలి. ఎన్‌డిఎ నేతల ఎజెండాలో ఇవి చేరాలి. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు కాకుండా ఎలాంటి చర్చలు చేసినా, మేధోమధనం చేసినా ప్రజలు పట్టించుకోరని తాజా ఫలితాలు రుజువు చేశాయి. అందుకే బిజెపికి వాతలు పెట్టారు. 400 సీట్ల లక్ష్యం నెరవేరకుండా చేశారు. కేవలం బిజెపిని 240 సీట్లకే పరిమితం చేయడం ద్వారా ఎన్‌డిఎ నేతలకు పగ్గాలు అప్పగించారు. ఇప్పటికయినా బిజెపి అగ్రనాయకులుగా ఉన్న మోడీ, అమిత్ షా లు ఈ పరిణామాలను గుర్తించాలి. అన్ని పార్టీలకన్నా తాము భిన్నమని చెప్పుకుంటున్న బిజెపి ప్రజల కోణంలో పాలన చేయడం మొదలు పెట్టాలి. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై

చర్చ చేయాలి. ప్రజలకు నమ్మకం కలిగించాలి. వీటిపైనే మేథోమధనం చేయాలి. ఇలాంటి సమయంలో బీజేపీ అగ్ర నాయకత్వం స్పీడ్ పెంచాలి. బీజేపీ ఆశించిన స్థాయిలో పరిస్థితులు కనిపించడం లేదన్నది నూటికినూరు శాతం నిజం. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనం. ప్రస్తుత గందరగోళ పరిస్థితుల నేపథ్యంలో బీజేపీ దిద్దుబాటు చర్యలకు దిగుతుందని అంతా ఆశిస్తున్నారు. ఈ క్రమంలో బిజెపి తన ఎజెండాను మార్చుకోవాలి. ముందుగా ప్రజల ఆశాలు, ఆకాంక్షలను అర్థం చేసుకోవాలి. అందుకు తగిన ప్రణాళికతో ముందుకు సాగాలి. అప్పుడే నమ్ముతారని గుర్తించాలి. ఇకపోతే దేశంలో రాజకీయాల తీరు మారాలి. ఇంతకాలం దూకుడు ప్రదర్శించిన బిజెపి ఇప్పుడు దేశం కోసం దూకుడు ప్రదర్శించాలి. ఎవరూ కలలో కూడా ఊహించని రీతిలో కాంగ్రెస్ అత్యధిక స్థానాల్లో గెలవడమే కాదు.. సీట్లు కూడా దక్కించుకుంది.కాంగ్రెస్ ముక్త భారత్ అంటూ ఊదరగొట్టిన ప్రధాని మోడీ , ఇప్పుడు సమాధానం వెతుక్కోవల్సి వస్తుంది. ప్రజాస్వామ్యంలో ప్రజలు శక్తివంతులు. ఎవరు ఎప్పుడు ఎలా ఆలోచిస్తారో చెప్పలేం. అందువల్ల ప్రజలు దృష్టిలో పెట్టుకుని రాజకీయాలు చేయాలి. పార్టీలను దృష్టిలో పెటుటకుని కాదు అని గుర్తించాలి. దేశం కోసం ఏమైనా చేయగలరన్న నమ్మకం ప్రజల్లో కలిగితే గుండెల్లో పెట్టుకుంటారు. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు, అయోధ్యలో రామాలయ నిర్మాణం, ట్రిబుల్ తలాక్ రద్దు చేయాల్సిందే. ఉమ్మడి పౌరస్మృతి రావాల్సిందే. వీటితో పాటు ప్రజలు బతకడం ఎలా అన్న ఆలోచన చేయకపోతే ప్రజలు ఈ చారిత్రాత్మక విజయాలు కూడా చిన్నవిగా కనిపిస్తామి. ఆకలి, నిరుద్యోగం ముందు ఈ విజయాలు పెద్విగా కనిపించవని బిజెపి నేతలు గుర్తించాలి. అందుకే మునుపటితో పోలిస్తే కాంగ్రెస్ చాలా బలపడిందన్నది మాత్రం గుర్తుంచుకోవాల్సిందే. ఇదంతా ప్రజల్ల వచ్చిన మార్పుగా గుర్తించి బిజెపి నేతలు ముందుకు సాగితేనే దేశ ప్రజలు స్వాగతిస్తారు. విపక్షాలను తిట్టిపోస్తూ..అసలు సమస్యలను పక్కదారి పట్టించే రాజకీయాలను మానుకోవాలి.

# మోడీ ఏక ఛత్రాధిపత్యానికి ఇక చెక్

- ఉమ్మడి పాలనలో ఏకపక్ష నిర్ణయాలు చెల్లవ్
- ఇప్పటికైనా మార్పుతో బిజెపి మారాలి



న్యూఢిల్లీ,జూన్7(అక్షరం న్యూస్)

దేశంలో అప్రతిహత నేతగా, తిరుగులేని నేతగా గణతికెక్కిన నరేంద్ర మోడీ ప్రధానిగా మనుగడ కోసం ఇతరులపై ఆధారపడవలసిన స్థితి వచ్చింది. భారత ప్రజాస్వామిక చైతన్యం కారణంగానే ఇలా జరిగింది. ఎంతటి వారైనా ప్రజల ముందు దిగదుడుపే అని నిరూపించిన సదర్భం ఇది. మోడీనే మోసి అలసిపోయిన బిజెపి నేతలకు కలలోనైనా ఊహించలేని పరిణామం ఇది. దేశవ్యాపితంగా ఏ ఒక్క ఎగ్జిట్ పోల్ కూడ చెప్పని స్థాయి లోకి ఆయనను, ఆయన పార్టీని పడగొట్టిన శక్తి ప్రజలదే. ప్రజలను కలవకుండా, ప్రతిపక్షాలతో చర్చించకుండా, పార్టీకి చెప్పకుండా తనకుతోచిన విధంగా ముందుకు సాగుతున్న తీరును ప్రజలు ఈసడించుకున్నారు.ఇక ఈ ఎన్నికల్లో మరో కీలక పరిణామం బిఆర్ఎస్, బిఎస్‌పి రాజకీయ చిత్రం నుంచి అదృశ్యమయ్యాయి. బిఆర్ఎస్‌గా మారి దేశ రాజకీయాలనే ప్రభావితం చేస్తామన్న కెసిఆర్ స్వంత నియోజకవర్గం లాంటి మెదక్ కూడా గెలవలేకపోయారు. అన్నాడిఎంకె కూడా మొత్తంగా మాయమైపోయింది. ఒడిషాలో బిజెడి కూడా బిజెపి విషయంలో ఊగిసలాడి చివరకు అధికారం పోగొట్టుకోవడమే గాక లోక్‌సభ ప్రాతినిధ్యం కూడా పోగొట్టుకుంది.

ఉద్యమాలకూ ఎన్నికలకూ సంబంధం వుండదనే సిద్దాంతాలు కూడా ఈ ఫలితాలతో తారుమారైనాయి. రైతాంగ ఉద్యమం నడిచిన చోట్ల బిజెపికి తీవ్రమైన దెబ్బ తగిలింది. మొత్తంగా వాతావరణంలో మార్పు తేవడంలోనూ ఆ ప్రభావం పడింది. రాజస్థాన్, హర్యానా, పంజాబ్, యు.పి, పశ్చిమ ప్రాంతంలో బిజెపి ఓటమికి ఈ ఉద్యమమే కారణంగా భావిస్తున్నారు. రాజ్యాంగం, రిజర్వేషన్లు, ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం వంటి అంశాలను చర్చలోకి తేవడానికి ఆ వర్గాలను ఆకర్షించడానికి కారణమైనాయి. మైనార్టీలలో వచ్చిన మార్పు యు.పి ఫలితంలో కీలక పాత్ర వహించింది. ఏక వ్యక్తి కేంద్రంగా పని చేసే మోడీ మిశ్రమ ప్రభుత్వాన్ని నడపగలరా అనే సందేహాలు కూడా మీడియా బాహాటంగానే వ్యక్తం చేసింది. కార్పొరేట్ శక్తులు తమ ప్రయోజనాల కోసం ఎంతైనా ఒత్తిడి తెస్తుంటాయి. భారత రాజ్యాంగ రక్షణ అనే అంశాన్ని కేంద్ర బిందువుగా చేసుకుని కాంగ్రెస్ చేసిన ప్రచారాన్ని ప్రజలు బలంగా నమ్మారు. దేశ చిత్రపటాన్ని మోడీ ముఖచిత్రంగా మార్చేసిన వైపరీత్యానికి తెర దిగింది. ఓ రకంగా చెప్పాలంటే పార్లమెంటులో ప్రజల తీర్పు మోడీ నైతిక పరాజయంగా చూడాలి. ఫాసిస్టు తరహా పాలనకు వ్యతిరేకంగా ప్రజల తీర్పుగా దీన్ని చూడాలి. దేశంలో ప్రజాస్వామిక విలువలను గౌరవించాలని తేల్చిచెప్పారు. ఇండియా' వేదికలో 99 స్థానాలతో కాంగ్రెస్ దాదాపు 40 శాతం ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఈ విధమైన పరిస్థితి వస్తుందని కమలనాథులు ముందుగా ఊహించలేదంటే వారు నేలవిడిచి సాము చేశారని చెప్పాలి. రాజ్యాంగం రాష్ట్రాల హక్కులు, లౌకిక తత్వం, రైతాంగ ఉద్యమాలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అంశాలు కాకుండా కేవలం వ్యక్తిగతమైన, ఉద్వేగ భరితమైన అంశాలే ఓటర్లను నడిపిస్తాయనే అంచనాతో ఎన్నికల్లోకి వెళ్లిన బిజెపిని గట్టి దెబ్బ కొట్టారు.

ఓటర్ల తీర్పు చూస్తే ఇవన్నీ ప్రభావం చూపించాయని అర్థమవుతుంది. త్తరాన, పశ్చిమాన బిజెపి ప్రాబల్యం తగ్గలేదనీ దక్షిణాన, తూర్పున మాత్రమే ఇతరుల ప్రభావం అధికమని భావింఇన వారికి కూడా ఈ ఫలితాలు చెంపదెబ్బలాంటివి. ఉత్తర భారతంలో మోడీ స్వయంగా పోటీ చేయడమే గాక ఆయనతో దీటైన ప్రధాని అభ్యర్థిగా చలామణి అయ్యే యోగి ఆదిత్యనాథ్ పాలించే యు.పి లో బిజెపి ఘోరంగా దెబ్బతిన్నది. అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ట ప్రచారం, ప్రతిపక్షాలు వ్యతిరేకమనే ముద్ర ఆదుకోలేక పోయింది. యు.పి లో ప్రతిపక్షాల ముందు బిజెపి నిలువలేకపోయింది. గతంలో దానికి స్వంతంగా 62 స్థానాలు వస్తే ఈ సారి 33కు పడిపోయాయి. గతంలో అయిదు స్థానాలే వచ్చిన ఎస్.పి ఇప్పుడు 37తో మొదటి స్థానంలోకి వచ్చింది. ములాయం మరణానంతరం అఖిలేష్ యాదవ్ నాయకత్వంలో ఇదే పెద్ద విజయం. బిఎస్‌పి వేరుగా పోటీ పెట్టి పూర్తిగా ఓడిపోయినా దాని వల్లనే 16 స్థానాలు బిజెపికి పోయాయి. లేకపోతే ఈ సంఖ్య మరింత అధికంగా వుండేది. బీహార్‌లోనూ కొంత ఫలితం వచ్చింది. ఇక బిజెపి కుట్రలతో ప్రలోభాలతో ప్రాంతీయ పార్టీలన్నిటినీ చీల్చిన మహారాష్ట్రలో శివసేన, ఎన్‌సిపి, కాంగ్రెస్ కూటమి పైచేయి సాధించి సీట్లు తెచ్చుకున్నది. బిజెపి 9 సీట్లకు పరిమితమైంది. మొత్తంపైన గతంలో దక్షిణాన 30 సీట్లు వుంటే ఇప్పుడు 41కి చేరాయి. మరో వంక 'ఇండియా' కు గతంలో 58 వుంటే ఇప్పుడు 74కు చేరాయి. ఇక తూర్పున ఒడిషాలో అధికారం, ఆధిక్యత రెండూ దక్కినా బెంగాల్‌లో బిజెపి గతంలోని స్థానాలు 12కు తగ్గాయి. మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, గుజరాత్ లలో బిజెపితో ముఖాముఖి పోటీలో కాంగ్రెస్ స్థానాలు గతంలో కంటే బాగానే పెరిగాయి. రాహుల్ గాంధీ యాత్రలు, కార్యక్రమాలు పార్టీలో కదలిక తేవడమే గాక ఆప్ కూడా కూటమితో కలసి రావడం తోడైంది. బీహార్‌లో ఆర్జేడి కూడా ముఖ్య పాత్ర వహించింది. ఈ విధంగా మొత్తంపైన ఎవరూ ఊహించని విధంగా 'ఇండియా' వేదిక బిజెపి, ఎన్‌డిఎకు దీటుగా నిలిచిందంటే ప్రజల మద్దతే కారణం.

# యుద్ధ ప్రాతిపదికన పార్వతి బ్యారేజ్ పునరుద్ధరణ పనులు

- ప్రతి పనికి నిర్దిష్ట సమయం నిర్దేశించుకోవాలి
- డ్యామ్ సెఫ్టీ అథారిటీ సూచనల ప్రకారం బ్యారెజ్ పునరుద్ధరణ
- బ్యారేజ్ వల్ల వచ్చే సమస్యల పరిష్కారానికి ప్రతిపాదనలు
- నిర్మాణ సంస్థలకు మంత్రి ఉత్తమ్ కుమార్ ఆదేశం
- అన్నారం, మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల పరిశీలన
- 94 వేల కోట్లతో కట్టినా పనికిరాకుండా పోయిందన్న ఉత్తమ్



కరీంనగర్,జూన్7 అక్షరం న్యూస్)

కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బ తిన్న చోట్ల మరమ్మతు పనులను వేగవంతం చేయాలని నిర్మాణ సంస్థలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. ఎన్నికల కోడ్ ముగియడంతో అన్నారం, మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల పరిశీలనకు మంత్రి ఉత్తమ్ వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ వల్ల కాళేశ్వరంపై రివ్యూ జరగలేదు. భారాస హయాంలోనే మేడిగడ్డ కుంగింది. రూ.94 వేల కోట్లు అప్పు చేసి కట్టిన ప్రాజెక్టు కుంగిపోతే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దానికి వడ్డీ కట్టాల్సి వస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీని సంప్రదించి పరిశీలన చేయమని కోరాం. నిపుణుల కమిటీ కొన్ని సూచనలు చేసింది. మేడిగడ్డ కుంగిన వెంటనే గేట్లు ఎత్తి ఉంటే ఇంత డ్యామేజీ జరిగేది కాదని తేల్చింది. దెబ్బతిన్న చోట్ల కొన్ని రిపేర్లు చేసి అన్నారం, మేడిగడ్డ, సుందిళ్ల మూడు బ్యారేజీల గేట్లు ఎత్తిపెట్టాలని చెప్పింది. ఆ పనుల పరిశీలన చేయడానికి వచ్చా. మేడిగడ్డ, అన్నారం వద్ద పనులు వేగంగా జరుగుతున్నాయి. సుందిళ్ల బ్యారేజీ పనులు నెమ్మదిగా జరుగుతుండటంతో వేగవంతం చేయాలని చెప్పాం. వర్షాలకు ముందే పనులు పూర్తి కావాలని నిర్మాణ సంస్థలను ఆదేశించాం. తుమ్మడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మిస్తాం అని ఉత్తమ్ చెప్పారు. రిపేర్లు చేసినా బ్యారేజీల గేట్లు ఎత్తాల్సిందే నన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. కాళేశ్వరంలోని బ్యారేజీలను పరిశీలించిన ఉత్తమ్.. ఎన్డీఎస్ఏ సూచనల మేరకే మరమ్మతులు చేస్తున్నట్లు చెప్పారు. నిపుణుల కమిటీ సూచనలు ఇచ్చే వరకు గేట్లు ఓపెన్ చేస్తామని చెప్పారు. కేసీఆరేమో నీళ్లు స్టోరేజ్ చేయొచ్చని ప్రచారం చేస్తున్నారు.. ఎన్డీఎస్ఏ వద్దంటోందని అన్నారు. మేడిగడ్డ, అన్నారం బ్యారేజ్ లో పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు ఉత్తమ్. సుందిళ్లలో నవయుగ కంపెనీ పనుల్లో ఆలస్యంగా జరుగుతున్నాయన్నారు. పనులు వేగవంతం చేయాలని నవయుగ కంపెనీ ప్రతినిధులను హెచ్చరించామన్నారు. కాంట్రాక్టు నిర్మాణ సంస్థల ఖర్చుతోనే ప్రస్తుతం తాత్కాలిక మరమ్మత్తులు జరుగుతున్నాయని చెప్పారు. ఎల్లంపల్లికి నీటిని ఎత్తి పోయవచ్చని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే మేడిగడ్డ కుంగిందన్నారు. పాలమూరు రంగారెడ్డికి 20 వేల కోట్లు ఖర్చు పెట్టి ఎకరాకు నీళ్ళియ్యలేదన్నారు. ఎన్నికల కోడ్ ఉండటంతో కాళేశ్వరం ప్రాజెక్టుపై రివ్యూ చేయలేదన్నారు ఉత్తమ్. కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగంగా ఉంది.. 90వేల కోట్లకు వడ్డీ చెల్లిస్తున్నామని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఫలితాలు చూసిన తర్వాత కేసిఆర్ గురించి మాట్లాడుకోడం వేస్ట్ అని అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు నీళ్లు వచ్చే ప్రాజెక్ట్ చేపట్టడతామని చెప్పారు.

సుందిళ్ళ బ్యారేజ్ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను, గుత్తేదారు ఏజెన్సీలను ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నిర్మించిన మూడు బ్యారేజ్ ల సందర్శనలో భాగంగా శుక్రవారం తొలుత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంథని మండలం సిరిపురం గ్రామం వద్ద నిర్మించిన సుందిళ్ల

(పార్వతి) బ్యారేజ్ ను సందర్శించారు. సుందిళ్ల (పార్వతి) బ్యారేజ్ ను ఆసాంతం మంత్రి పరిశీలించారు. జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అందించిన సూచనల ప్రకారం మరమ్మత్తు, పునరుద్ధరణ పనులు వేగవంతంగా పూర్తి కావాలని, క్షేత్రస్థాయిలో పనుల పురోగతిలో ఆశించిన మేర ఫలితం కనపడటం లేదని, అవసరమైన మేర అదనపు బృందాలను ఏర్పాటు చేసి పనులు వేగవంతం చేయాలని మంత్రి అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. బ్యారేజ్ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని, ప్రతి పనికి సంబంధించి నిర్దేశిత సమయాన్ని నిర్దేశించుకొని దానిలోపు ఆ పని పూర్తి చేసే విధంగా ఏజెన్సీలు పనిచేయాలని, ఏ పని ఎప్పటి వరకు పూర్తవుతుందో కాగితంపై షెడ్యూల్ రూపొందించి అందించాలని మంత్రి ఆదేశించారు. సుందిళ్ల (పార్వతి) బ్యారేజ్ సమీపంలో గల పంప్ హౌస్ సంరక్షణ కోసం నిర్మిస్తున్న కట్ట వల్ల స్థానికులకు కలిగే నష్టాన్ని స్థానిక మంత్రివర్యులు తో కలిసి అంచనా వేసి వాటి పరిష్కార మార్గాలను సూచిస్తూ ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి సంబంధిత ఇంజనీరింగ్ అధికారిని ఆదేశించారు. ప్రాజెక్టు ఈ.ఎన్.సి అనిల్ కుమార్ జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఆదేశాల ప్రకారం క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న పనుల వివరాలను మంత్రికి వివరించారు. రాబోయే వానాకాలంలో మూడు బ్యారేజీల సంరక్షణకు, తదుపరి ఎటువంటి డ్యామేజీ జరగకుండా పనులు చేపట్టామని ఈఎన్సీ తెలిపారు. సుందిళ్ల (పార్వతి) బ్యారేజ్ వద్ద కొట్టుకుపోయిన ఇసుక పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నామని , జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల ప్రకారం జియో ఫిజికల్, జియో టెక్నికల్ జనరల్ పరీక్షలు నిర్వహించి కొట్టుకుపోయిన ఇసుకను అంచనా వేసి వాటిని పునరుద్ధరించి బ్యారేజ్ ఎటువంటి మరమ్మత్తుకు గురికాకుండా సంరక్షణ చర్యలు చేపడుతున్నామని, మంత్రి ఆదేశాల మేరకు పనులను క్షేత్రస్థాయిలో వేగవంతం చేసి రాబోయే పది రోజుల్లో పునరుద్ధరణ పనులు పూర్తి చేస్తామని ఈఎన్సీ అన్నారు. అనంతరం మీడియాతో రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయినప్పటికి నిర్లక్ష్యం వహిస్తూ ఎటువంటి మరమ్మత్తులు చేపట్టలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 3 బ్యారేజీల పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలను సూచించాలని, దేశంలోనే పార్లమెంట్ ద్వారా ఏర్పాటు చేసిన అత్యున్నత సంస్థ అయిన జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీలకు బాధ్యత అప్పగించడం జరిగిందని అన్నారు. జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అందించిన మధ్యంతర నివేదిక ప్రకారం రాబోయే వానా కాలంలో మూడు బ్యారేజీల సంరక్షణ కోసం పనులు చేపట్టామని, క్షేత్రస్థాయిలో బ్యారేజీలను పరిశీలించి ఆ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేలా సంబంధిత ఏజెన్సీలను, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలను పరిశీలించేందుకు తమ ప్రభుత్వం సుప్రీంకోర్టు మాజీ జడ్జ్ జస్టిస్ ఆధ్వర్యంలో వేసిన జ్యుడీషియల్ కమిషన్ సైతం ప్రాజెక్టును సందర్శిస్తుందని మంత్రి అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం మేరకు తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీని తప్పనిసరిగా నిర్మిస్తామని మంత్రి పేర్కొన్నారు. అనంతరం భూపాల్ పల్లి జిల్లాలో ఉన్న అన్నారం(సరస్వతి) బ్యారేజీ సందర్శనకు మంత్రి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఈ.ఎన్.సి జనరల్ జి.అనిల్ కుమార్, ఎస్.ఈ.ఏం. కరుణాకర్, ఈ.ఈ. సర్దార్ ఓంకార్ సింగ్, ఇతర నీటీ పారుదల అధికారులు, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నీట్ ఫలితాల్లో అవకతవకలు

- వెంటనే విచారణకు ఆదేశించాలి
- కాంగ్రెస్ కార్యదర్శి ప్రియాంక డిమాండ్




న్యూఢిల్లీ,జూన్7అక్షరం న్యూస్)

నీట్-2024 ఫలితాల్లో అవకతవకలు చోటుచేసుకున్నాయని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఆరోపించారు. దీనిపై వస్తున్న ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకొని వెంటనే దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. తొలుత నీట్ ప్రశ్నాపత్రం లీకైందన్న ఆమె... ఇప్పుడు ఫలితాల్లోనూ కుంభకోణం జరిగినట్లు విద్యార్థులు ఆరోపిస్తున్నారని పేర్కొన్నారు. ఈమేరకు తన 'ఎక్స్' ఖాతాలో పోస్టు చేశారు. ఒకే కేంద్రంలో పరీక్ష రాసిన ఆరుగురు విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు ఆమె చెప్పారు. వీటన్నింటినీ నివృత్తి చేయాల్సిన అవసరం కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. మరోవైపు నీట్ ఫలితాల వెల్లడి తర్వాత పలువురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతుండటంపై ప్రియాంక దిగ్భ్రాం÷-రతి వ్యక్తంచేశారు. నీట్ పేపర్ లీకేజీ ఆరోపణలపై అధికారులు సరైన చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని విమర్శించారు. ' లక్షలాది మంది విద్యార్థుల గోడును ఈ ప్రభుత్వం ఎందుకు విస్మరిస్తోంది. నీట్ పరీక్ష ఫలితాల్లో అవకతవకలు జరిగాయని పదేపదే మొత్తుకుంటున్నా ఎందుకు పట్టించుకోవడం లేదు. దర్యాప్తు చేపట్టి వాళ్ల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా?' అని ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. నీట్ పరీక్ష ఫలితాలపై పలువురు అభ్యర్థులు, తల్లిదండ్రులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వివరణ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. జూన్ 4న వెలువడిన నీట్ ఫలితాల్లో దేశవ్యాప్తంగా 67 మందికి ఫస్ట్ ర్యాంక్ వచ్చింది. అందులో ఒకే కేంద్రంలో పరీక్ష రాసిన ఆరుగురికి 720కి 720 మార్కులు రావడం గమనార్హం. మరోవైపు నీట్ పరీక్ష పేపర్ లీకైనట్లు వార్తలు గుప్పుమన్నాయి. అయితే, దీనిని తప్పుడు ప్రచారంగా ఎన్‌టీఏ కొట్టి పారేసింది. మే 5న సాయంత్రం 4 గంటల సమయంలో ప్రశ్నపత్రం ఇంటర్నెట్‌లో హల్‌చల్ చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని, ఆ సమయానికే దేశవ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో పరీక్ష మొదలైపోయిందని, అందువల్ల ప్రశ్నపత్రం లీక్ కాలేదని క్లారిటీ ఇచ్చింది.

## మోదీ నాయకత్వానికి జనసేన మద్దతు

- దేశానికి మోదీ ఒక స్ఫూర్తి అంటూ పవన్ కితాబు
- పవన్ తుఫాన్ అంటూ మోడీ ప్రశంసలు



న్యూఢిల్లీ,జూన్7( అక్షరం న్యూస్)

దేశానికి మోదీ ఒక స్ఫూర్తి అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. పార్లమెంటు సెంట్రల్ హాలులో జరిగిన ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పవన్ మాట్లాడుతూ.. మోదీ ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మోదీ స్ఫూర్తితో ఏపీలో అద్భుత విజయం సాధించామన్నారు. మోదీ వెనుక తామంతా ఉన్నామని ప్రకటించారు. ఎన్డీఏ పక్ష నేతగా మోదీకి తమ పూర్తి మద్దతును పవన్ తెలిపారు.ప్రధాని మోదీ నాయకత్వానికి జనసేన పార్టీ మద్దతిస్తుందని పవన్‌కల్యాణ్ అన్నారు. విజనరీ నాయకుల బాటలో పయనించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

'జనసేన తరఫున మోదీకి హృదయపూర్వక శుభాకాంక్షలు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఆయన స్ఫూర్తిగా నిలిచారు. మోదీ ప్రధానిగా ఉన్నంత వరకు ఏ దేశానికీ భారత్ తలొగ్గదు. మీ నేతృత్వంలో పనిచేయడాన్ని గర్వంగా భావిస్తున్నాం' అని పవన్ కల్యాణ్ అన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై ప్రధాని నరేంద్రమోదీ ప్రశంసలు కురిపించారు. ఇక్కడ కూర్చున్న వ్యక్తి పవన్ కాదు తుపాను అని ప్రత్యేకంగా అభినందించారు. దక్షిణాది రాష్ట్రాల గురించి ప్రస్తావించిన సందర్భంగా ఏపీ నేతలను కొనియాడారు. పాత పార్లమెంట్ భవనంలో ఎన్డీయే ఎంపీల సమావేశం జరిగింది. కూటమి లోక్‌సభా పక్షనేతగా మోదీ పేరును భాజపా నేతలు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ ప్రతిపాదించారు. భాగస్వామ్య పార్టీలు దీనికి మద్దతు పలుకుతూ మోదీని ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నట్లు ప్రకటించాయి. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ఏపీలో దక్కిన విజయం ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టిందన్నారు. చంద్రబాబుతో కలిసి చరిత్రాత్మక విజయం సాధించామన్న ఆయన..ఆ సమావేశంలోనే ఉన్న పవన్‌ను అభినందించారు.

## కాంగ్రెస్ గూటికి చేరుకున్న విశాల్ పాటిల్

- వందకు చేరిన కాంగ్రెస్ సీట్ల సంఖ్య
- స్వాగతించిన మల్లికార్జున ఖర్గే



న్యూఢిల్లీ,జూన్7( అక్షరం న్యూస్)

భారత్‌లో రాజకీయ సమీకరణాలు రోజురోజుకి మారుతున్నాయి. తాజాగా మహారాష్ట్రలో రెబల్ ఎంపి విశాల్ పాటిల్ తిరిగి తన సొంత పార్టీ కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించారు. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ 99 సీట్లను గెలుచుకున్న సంగతి తెలిసిందే. విశాల్ పాటిల్ మద్దతుతో లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపిల సంఖ్య 100కి చేరింది. వికాస్ పాటిల్ మద్దతును స్వాగతిస్తున్నట్లు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ఎక్స్‌లో పేర్కొన్నారు. విశాల్ పాటిల్, విశ్వజిత్ కదమ్‌లు గురువారం కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను కలిశారని, పార్టీకి తాను మద్దతు ప్రకటిస్తున్నట్లు విశాల్ పాటిల్ తెలిపారని ఖర్గే వెల్లడించారు. మహారాష్ట్ర వికాస్ అఘాడీ (ఎంవిఎ) కూటమిలో సీట్ల ఒప్పందంలో భాగంగా మహారాష్ట్రలోని సాంగ్లీ నియోజకవర్గం శివసేన యుబిటికి కేటాయించారు. దీంతో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వసంత్‌దాదా మనవడైన విశాల్ పాటిల్ కాంగ్రెస్‌పై తిరుగుబాటు ప్రకటించారు. సాంగ్లీ నియోజకవర్గం నుండి స్వతంత్య అభ్యర్థిగా బరిలోకి దిగారు. బిజెపి అభ్యర్థి సంజరు కాకా పాటిల్‌పై విజయం సాధించారు. సీట్ల ఒప్పందానికి ముందే శివసేన వర్గానికి చెందిన ఉద్ధవ్ థాకరే సాంగ్లీ

నియోజకవర్గ అభ్యర్థిని ప్రకటించడం వివాదానికి దారితీసింది. ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాల్సిందిగా కాంగ్రెస్ పలుమార్లు ఉద్ధవ్ థాకరేను కోరినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో విశాల్ పాటిల్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. మరో నేత పప్పుయాదవ్ కూడా కాంగ్రెస్‌కు మద్దతు తెలపనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. లోక్‌సభ ఎన్నికలకు ముందు పప్పు యాదవ్ తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేశారు. అయితే సీటల ఒప్పందంలో భాగంగా పూర్ణియా సీటు ఆర్‌జెడికి కేటాయించారు. దీంతో పప్పు యాదవ్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు.

## 12న సిఎంగా చంద్రబాబు ప్రమాణం

### ఏర్పాట్లను పరిశీలించిన అచ్చన్నాయుడు



అమరావతి,జూన్7(అక్షరం న్యూస్)

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి భారీ విజయంతో ఈనెల 12న టీడీపీ అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు పార్టీ వర్గాలు స్పష్టం చేశాయి. మెదట జూన్ 9న ప్రమాణ స్వీకారం ఉంటుందని వార్తలు వచ్చినప్పటికీ ఆరోజున మోడీ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయనుండడంతో తేదీని మార్చాల్సి వచ్చింది. మంగళగిరి ఎయిమ్స్ సమీపంలో సభ నిర్వహిస్తే అందరికీ అనువుగా ఉంటుందని అధిష్ఠానం భావిస్తోంది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ముఖ్య నేతలతో కలిసి ఇవాళ స్థల పరిశీలన చేయనున్నారు. కార్యక్రమానికి మోడీ కూడా హాజరుకానున్న నేపథ్యంలో హైవే పక్కనే స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు టీడీపీ నేతలు చెప్తున్నారు. మరికాసేపట్లో టీడీపీ బృందంతో కలిసి ఆ ప్రాంతాన్ని అచ్చెన్నాయుడు పరిశీలించనున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచీ పెద్దఎత్తున అభిమానులు, పార్టీ శ్రేణులు, ప్రముఖులు పాల్గొంటున్న నేపథ్యంలో భారీ స్థాయిలో ఏర్పాట్లను చేయనున్నారు.

## అద్వానీని కలిసి ఆశీర్వాదం తీసుకున్న మోడీ



న్యూఢిల్లీ,జూన్7(అక్షరం న్యూస్)

ఎన్డీయే లోక్‌సభాపక్ష నేతగా ఎన్నికైన నరేంద్ర మోదీ భాజపా కురువృద్ధుడు ఎల్.కె.అద్వాణీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశం ముగిసిన తర్వాత నేరుగా ఆయన ఇంటికివెళ్లిన మోదీ... వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయబోతున్న విషయాన్ని ఆయనకు స్వయంగా చెప్పారు. ఇద్దరు నేతలూ వివిధ అంశాలపై కొద్దిసేపు చర్చించుకున్నారు. అక్కడి నుంచి పార్టీ సీనియర్ నేత మురళీ మనోహర్ జోషి ఇంటికి వెళ్లిన మోదీ.. ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. ఎన్డీయే కూటమి నేతలతో కలిసి మోదీ మరికాసేపట్లో రాష్ట్రపతి భవన్‌కు చేరుకోనున్నారు. తమ వద్ద ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సంఖ్యా బలం ఉందని చెబుతూ.. అవకాశం ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు విజ్ఞప్తి చేయనున్నారు. శుక్రవారం దిల్లీలో జరిగిన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో నరేంద్ర మోదీని లోక్‌సభా పక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంగతి తెలిసిందే. తాజా సార్వత్రిక ఎన్నికల్లో భాజపా 240 స్థానాల్లో విజయం సాధించింది. అయితే, మిత్రపక్షాలతో కలిసి 293 స్థానాలను సొంతం చేసుకొని ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమైంది.

## కాళ్లకు నమస్కరించబోయిన నితీశ్

- సున్నితంగా తిరస్కరించిన మోడీ
- పార్లమెంట్ హాలులో ఆసక్తికర సన్నివేశం



న్యూఢిల్లీ,జూన్7 అక్షరం న్యూస్)

లోక్‌సభ ఎన్నికలు-2024లో ఎన్డీఏ (ఔఆం) మ్యాజిక్ ఫిగర్‌ను మించి 293 స్థానాలను కైవసం చేసుకోవడంతో.. మూడోసారి ప్రభుత్వ ఏర్పాటు సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే.. ఆ కూటమి ఎంపీలు శుక్రవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా.. ఓ ఆసక్తికరమైన సన్నివేశం చోటు చేసుకుంది. ఎన్డీఏ కూటమి నాయకుడిగా నరేంద్ర మోదీకి మద్దతు తెలియజేసేందుకు నితీశ్ కుమార్ లేచి వెళ్లి మాట్లాడారు. అనంతరం తన సీట్లోకి వెళ్తున్నప్పుడు.. మోదీతో చేతులు కలిపి, ఆయన పాదాలను తాకేందుకు ప్రయత్నించారు. అయితే.. తన పాదాల్ని తాకొద్దని మోదీ సున్నితంగా తిరస్కరిస్తూ నితీశ్‌తో కరచాలనం చేశారు. ఆ సమయంలో ఇద్దరూ చిరునవ్వు చిందిస్తూ కనిపించారు. అంతకుముందు నితీశ్ కుమార్ మాట్లాడుతూ.. ఏ సందర్భంలోనైనా తాను ప్రధాని మోదీతోనే ఉంటానని నొక్కి చెప్పారు. ఇండియా కూటమి నేతలు ఈసారి పొరపాటున గెలిచారని.. దేశం కోసం వాళ్లు ఏమీ చేయలేదని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో వాళ్లందరూ కచ్చితంగా ఓడిపోతారని జోస్యం చెప్పారు. దేశం ఇకపై బృహత్తర ప్రణాళికలు వేసుకుని ముందుకు సాగుతుందని.. మోదీ నేతృత్వంలో తామంతా కలిసి పని చేస్తామని చెప్పారు. ఈ పదేళ్ల కాలంలో దేశం కోసం మోదీ ఎంతో చేశారన్నారు. ఎన్డీఏ పక్షాలన్నీ ఏకతాటిపైకి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆదివారం మోదీ ప్రధానిగా ప్రమాణం చేయబోతున్నారని, కానీ ఇవాళే ఆయన ప్రమాణస్వీకారం చేయాలని తాను కోరుకుంటున్నానని నితీశ్ చెప్పుకొచ్చారు. ఇదిలావుండగా.. ఢిల్లీలోని పాత పార్లమెంట్ భవనంలో ఎన్డీఏ కూటమి ఎంపీలతో పాటు ఎన్డీఏ పార్టీల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మోదీ నాయకత్వానికి లాంఛనంగా ఆమోదముద్ర వేశారు. ఈ భేటీ అనంతరం చంద్రబాబు, నీతీశ్‌కుమార్ సహా పలువురు అగ్రనేతలతో కలిసి.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో మోదీ సమావేశం అవుతారు. ఎన్డీయేకు మద్దతిస్తున్న ఎంపీల జాబితాను, మద్దతు లేఖలను సమర్పిస్తూ.. తన నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశమివ్వాలని కోరుతారు.

## ఓడినా తిరుపతి ప్రజల సేవలో ఉంటా

- మాజీ ఎంపి, బిజెపి నేత వరప్రసాద్

తిరుపతి,జూన్7అక్షరం న్యూస్)

: ఓటమి చెందినా తన వంతుగా తిరుపతి పార్లమెంటు ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి చేస్తానని బీజేపీ నేత, మాజీ ఎంపీ వరప్రసాద్ అన్నారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని వరప్రసాద్ అన్నారు. చాలా తక్కువ మెజారిటీతో ఓడిపోయానన్నారు. తాను ఎంపీగా ఉండగా.. జగన్ తన సలహాలు పాటించారని బీజేపీ నేత, మాజీ ఎంపీ వరప్రసాద్ తెలిపారు. సీఎంగా గెలుచిన తరువాత జగన్ బాగా మారిపోయారన్నారు. రెడ్డి సామాజిక వర్గంలో ధనంజయరెడ్డి, విజయసాయిరెడ్డి, సజ్జల మిథున్ రెడ్డి వల్లనే వైసీపీని వీడాల్సి వచ్చిందన్నారు. వైసీపీలో సొంత పార్టీ వారిపై కేసులు పెట్టించిన ఘనత సజ్జలదేనని పేర్కొన్నారు. సిలికా, ఇసుకా అక్రమ రవాణాను అడ్డు కోవడం వారికి తప్పుగా కన్పించిందని వరప్రసాద్ తెలిపారు. రిటైర్ ఐఏఎస్ అధికారిగా తనకు పాలనపై అవగాహన ఉందన్నారు. అక్రమాలను అడ్డుకున్న కారణంగా వైసీపీలో టిక్కెట్ దక్కుతుందని భావించలేదన్నారు. ప్రజలకు సేవ చేయాలని చంద్రబాబు, మోదీ ఆలోచనలు నచ్చి బీజేపీలో చేరి టికెట్ పొందానని వరప్రసాద్ వెల్లడించారు. సహజ వనరులు దోచుకున్న బియ్యపు మధుసూదన్ రెడ్డి, మిథున్ రెడ్డిలపై జగన్‌కు పిర్యాదు చేసినా ఎలాంటి చర్య తీసుకులేదన్నారు. వెనకబడిన వర్గాల అభిప్రాయాలను గౌరవించే స్వభావమే జగన్‌కు లేదన్నారు. జగన్ కోటరీలోని ఐదారుగురు రెడ్ల వలనే వైసీపీ ఘోరంగా ఓడిపోయిందన్నారు. గతంలో జగన్, విజయసాయి రెడ్డి, మిథున్ రెడ్డిలకి సలహాలు ఇచ్చినా పెడచెవిన పెట్టారని వరప్రసాద్ అన్నారు. జగన్ జైల్లో ఉన్నప్పుడు.. మంచి మనిషిగా బయటికి వచ్చినప్పుడు స్వార్ధ పరుడిగా వ్యవహరించారన్నారు.

# డేటింగ్ యాప్‌తో యువకులకు మస్కా

- పబ్ యజామానులతో కలసి యువతుల మోసం
- ఓ యువకుడికి గంటలో 40 వేల బిల్లు వేయించి పరార్

హైదరాబాద్,జూన్7అక్షరం న్యూస్)


డేటింగ్ యాప్‌తో పరిచయం పెంచుకుని నయా మోసాలకు తెగబడుతున్నారు. ఇదంతా యువతి, పబ్ యజమానులు కలిసి ఆడుతున్న నాటకంగా గుర్తించారు. ఓ డేటింగ్ యాప్‌లో పరిచయమవుతున్న యువతులు.. హైటెక్ సిటీలోని ఓ పబ్‌కి యువకులను తీసుకెళ్లి వేలకువేలు బిల్లు చేసి ఉడాయిస్తున్నారు. ఇలా యువ బిజినెస్ మేన్‌కు తగులుకున్న రితిక అనే యువతి గంటలో రూ.40 వేల బిల్లు చేసి కనిపించకుండా జారుకుంది. ఆ పబ్ వాళ్లు ఆ డబ్బంతా కట్టాలంటూ యువకులపై ఒత్తిడి తెస్తున్నారు?! ఇప్పటివరకూ 8మంది బాధితులు వెలుగులోకి వచ్చారు..! టిండర్, బంబుల్ అనే డేటింగ్ స్కాం నగరంలో వెలుగుచూసింది. ఈ యాప్ ద్వారా పరిచయమవుతున్న యువతులు.. వెంటనే కలుద్దాం అంటూ.. వాట్సాప్ ద్వారా యువకులకు మెసేజ్ పెడుతున్నారు. ఆ యువకులను హైటెక్ సిటీలోని ఓ పబ్‌కి తీసుకెళుతున్నారు. ఆ పబ్‌లో ఖరీదైన మద్యం, ఇతర ఆహార పదార్థాలు ఆర్డర్ చేసి యువతులు కనిపించకుండా నెమ్మదిగా జారుకుంటున్నారు. గంటలో రూ.40 వేల బిల్లు చూసి యువకులు ఖంగుతింటున్నారు. ఆ డబ్బంతా కట్టాలంటూ పబ్ నిర్వాహకులు ఆ యువకులపై ఒత్తిడి తెస్తున్నారు. ఇప్పటికి 8మంది బాధితులుగా మారినట్లు తెలుస్తుంది. అయితే పబ్ నిర్వాహకులు, యువతులు కలిసి ఈ స్కాంకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. తాము కూడా బాధితులమేనంటూ పలువురు ముందుకు వస్తున్నారు. దీనిపై ఇప్పటి వరకూ పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

# రాజీవ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

### ప్రభుత్వ ఏర్పాటుపై మోడీకి సచిన్ సలహా

న్యూఢిల్లీ,జూన్7అక్షరం న్యూస్)

2024 లోక్‌సభ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలపై బీజేపీ ఆత్మపరిశీలన చేసుకోవాలని, మెజార్టీ లేనందున మోడీ ప్రబుత్వ ఏర్పాటుకు ముందుకు రావద్దని కాంగ్రెస్ నేత సచిన్ పైలట్ అన్నారు. 1989లో ఎన్నికలు జరిగినప్పుడు.. రాజీవ్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీకి సుమారు 200 సీట్లు వచ్చాయి. అప్పుడు ప్రభుత్వం ఏర్పాటు చేయమని రాజీవ్‌ని కోరగా.. ఆయన తిరస్కరించారు. ఎందుకని ప్రశ్నిస్తే.. ప్రభుత్వ ఏర్పాటు కావాల్సిన మెజారిటీ తమ పార్టీకి రాలేదని, ప్రజాతీర్పు అనుకూలంగా లేదని కారణాలు తెలిపారు. దాంతో.. కాంగ్రెస్ తర్వాత అత్యధిక సీట్లు సాధించిన పెద్ద పార్టీకి ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా పిలుపువచ్చిందని సచిన్ పైలట్ పేర్కొన్నారు. ఇప్పుడు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏను ప్రజలు తిరస్కరించారని ఎన్నికల ఫలితాలు సూచిస్తున్నాయని.. కాబట్టి నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయకూడదని సవాల్ ఉద్ఘాటించారు. మందిర్-మసీదు, హిందూ-ముస్లిం, మంగళసూత్రం అంటూ బీజేపీ చేసిన ఎన్నికల ప్రచారాన్ని దేశ ప్రజలు అంగీకరించలేదని సచిన్ పైలట్ తెలిపారు. ప్రతిపక్షాలను టార్గెట్ చేయడం, ముఖ్యమంత్రులను జైల్లో పెట్టడం, దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడం వంటి వైఖరిని కేంద్ర ప్రభుత్వం అవలంబించిందని ఆరోపించారు. ఈ చర్యలన్నింటినీ ప్రజలు తిప్పికొట్టారని



వ్యాఖ్యానించారు. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, హర్యానాలో డబుల్ ఇంజిన్ సర్కార్ విఫలమైందని దుయ్యబట్టారు. ఈసారి తమ కాంగ్రెస్ పార్టీ సీట్ల సంఖ్య రెట్టింపు అయ్యిందని.. తమ మేనిఫెస్టోని, ప్రచారాన్ని ప్రజలు బాగా అర్థం చేసుకోగలిగారని వెల్లడించారు. ఇదే సమయంలో.. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, అభ్యర్థులకు సచిన్ పైలట్ ధన్యవాదాలు తెలిపారు. 1989లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 197 స్థానాలను కైవసం చేసుకుంది. అతిపెద్ద పార్టీగా అవతరించింది. కానీ.. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మెజారిటీ మాత్రం ఆ పార్టీకి దక్కలేదు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ తర్వాత జనతాదళ్ పార్టీ 143 స్థానాలను దక్కించుకుంది. రాజీవ్ గాంధీ వెనకడుగు వేయడంతో.. ఆ సమయంలో జేడీ పార్టీ అధ్యక్షుడు వీపీ సింగ్ ఇతర పార్టీల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అయితే.. ఆయన ప్రధానిగా 11 నెలలు మాత్రమే కొనసాగారు. 1989 డిసెంబర్ 2వ తేదీన ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన వీపీ సింగ్.. 1990 నవంబర్ 10వ తేదీన దిగిపోయారు.

# టీచర్ల బదిలీలపై నిరాధార ఆరోపణలు

- లంచాలు తీసుకున్నారని దుష్ప్రచారం
- ప్రకటన విడుదల చేసిన మాజీమంత్రి బొత్స

విజయనగరం,జూన్7( అక్షరం న్యూస్)

టీచర్ల బదిలీలపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. బదిలీల కోసం బొత్స లంచాలు తీసుకున్నారని ఆరోపణలు వస్తున్న అంశంపై ఓ ప్రకటన విడుదల చేశారు. ఞాష్ట్రంలోని పాఠశాల విద్యా శాఖ పరిధిలో గతంలో జరిగిన ఉపాధ్యాయుల బదిలీల నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయం, దరిమిలా దానిపై ఆరోపణలతో పత్రికలు వార్తాంశాలు ప్రచురించా యన్నారు. తనపై వ్యక్తిగతమైన ఆరోపణలు చేస్తూ ప్రచురితమైన వార్తాంశాలు పూర్తిగా అవాస్తవం, అభూత కల్పనలతో నా వ్యక్తిత్వ హననానికి చేస్తున్న ప్రయత్నం తప్ప మరొకటి కాదని చెప్పుకొచ్చారు.ఎన్నికలకు ముందు నుంచీ కూడా ఇవే ఆరోపణలతో అనేక సార్లు వార్తలు ప్రచురించాయని గుర్తు చేశారు. అప్పుడే ఖండించిన విషయాలను మీకు గుర్తు చేస్తున్నాను.ఇప్పుడు మరోసారి ఖండిస్తున్నాను, గర్హిస్తున్నాననన్నారు. కొంత మంది ఉపాధ్యాయులు తమ ఆరోగ్య, కుటుంబ ఇతరత్రా ఇబ్బందులు, వివిధ వ్యక్తిగత సమస్యల రీత్యా బదిలీలు కోరుకుంటూ ఆర్జీ పెట్టుకోవడం జరిగింది. వాటిని పూర్తి పారదర్శకంగా పరిశీలించి క్షేత్ర స్థాయి నుంచి నివేదికలు తెప్పించుకున్న తరువాతనే అప్పట్లో నిర్ణయం తీసుకోవడమైందన్నారు. ఫలితాలు వెలువడిన వెంటనే ఈ బదిలీలు నిలిపేయాల్సిందిగా సంబంధిత అధికారులను తానే స్వయంగా కోరడం జరిగిందన్నారు. ప్రస్తుతం కొత్త ప్రభుత్వం వస్తున్నందున ఈ విషయంలో వారు తమకు నచ్చిన నిర్ణయం తీసుకోవచ్చు. బదిలీల కోసం అర్జీచేసుకున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిగణలోకి తీసుకుంటారా? లేదా? అన్నది కొత్త ప్రభుత్వం ఇష్టం. వాస్తవాలు ఇలా ఉంటే బదిలీలకోసం లంచాలు తీసుకున్నారంటూ తప్పుడు ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. అలాంటి తప్పుడు పనులు చేయాల్సిన అగత్యం, అవసరం మాకు లేవని చెప్పుకొచ్చారు. దాదాపుగా పదిహేను వందల మంది ఉపాధ్యాయులకు ఎన్నికలకు ముందు బదిలీలు చేపట్టారు. వారి వద్ద నుంచి పెద్ద ఎత్తన నగదు తీసుకన్నారని ఆరోపణలు వస్తున్నాయి. వైసీపీ ఓడిపోవడంతో మంత్రిగా బొత్స పదవి కూడా పోయింది. అయితే బదిలీలు మాత్రం జరగలేదు. దీంతో డబ్బులు ఇచ్చిన ఉపాధ్యాయులు ఆందోళనకు సిద్ధమవతు?న్నారు. డబ్బులు ఇచ్చినా బదిలీలు జరగలేదని ధర్నాకు సిద్ధమయ్యారన్న ప్రచారం జరుగుతోంది. ఈ విషయంలో అందరూ బొత్స సత్యనారాయణ వైపే చూస్తున్నారు. దీంతో ఆయన .. బదిలీలు జరగలేదని.. అందులో తప్పేమీ లేదని అంటున్నారు.

# సిరిసిల్ల సహకార బ్యాంక్ బిఆర్ఎస్ కైవసం

రాజన్నసిరిసిల్ల,జూన్7 అక్షరం న్యూస్)

సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంక్ చైర్మన్ పదవి బీఆర్ఎస్ కైవసమైంది. చైర్మన్‌గా రాపెల్లి లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్‌గా అడ్డగట్ల మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సింగిల్ నామినేషన్ దాఖలుతో చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక ఏకగ్రీవమైంది. కాగా, కొత్తగా ఎన్నికైన పాలకవర్గానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంకు పాలకవర్గ ఎన్నికల్లో బీఆర్ఎస్ జయకేతనం ఎగురవేసింది. 12 డైరెక్టర్ స్థానాలకు గురువారం జరిగిన ఎన్నికల్లో 8 స్థానాల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందగా, ఇద్దరు ఇండిపెండెంట్లు, బీజేపీ, కాంగ్రెస్ తరఫున ఒక్కో అభ్యర్థి గెలుపొందారు. గెలిచిన ఇద్దరు ఇండిపెండెంట్లలో ఒకరు గుడ్ల సత్యానందం బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. దీంతో బీఆర్ఎస్ మద్దతుదారుల సంఖ్య 9కి చేరింది. ఈ క్రమంలో చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల కోసం బీఆర్ఎస్ ప్యానల్ మాత్రమే నామినేషన్ దాఖలు చేసింది. సింగిల్ నామినేషన్ దాఖలు కావడంతో చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నిక ఏకగ్రీవమైంది. అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో బీఆర్ఎస్




వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యూహం ఫలించింది. ఎన్నికల ముందు రెండు రోజులుగా ఓటర్లకు స్వయంగా ఫోన్ చేసి పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కేటీఆర్ చేసిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఓటర్లు బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించారు. దీంతో వారికి కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు.

# కన్నప్ప టీజర్ 14న విడుదల

**కేన్స్‌లో అద్భుత స్పందన వచ్చిందన్న మంచు**




హైదరాబాద్,జూన్ 7 అక్షరం న్యూస్)
అత్యంత భారీ నిర్మాణవ్యయం, అత్యాధునిక సాంకేతికతో రూపొందుతున్న ఫాంటసీ డ్రామా 'కన్నప్ప'. మంచు విష్ణు టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. ఈ మూవీ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు కథానాయకుడు విష్ణు తెలిపారు. ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని తెలియజేస్తూ పోస్ట్ పెట్టారు. 'కేన్స్‌లో అద్భుతమైన స్పందన వచ్చిన తర్వాత ఈ విషయాన్ని మీతో పంచుకోవడానికి ఎంతో థ్రిల్‌గా అనిపిస్తోంది. పురాణగాథ 'కన్నప్ప' మూవీ టీజర్‌ను జూన్ 14న మీ ముందుకు తీసుకొస్తున్నాం. ఈ చిత్రానికి నా గుండెల్లో ప్రత్యేక స్థానం ఉంది. ఇక కన్నప్ప ప్రపంచంలోకి మిమ్మల్ని ఆహ్వానించకుండా ఉండలేను' అని పేర్కొన్నారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని ముఖేష్ కుమార్ సింగ్ తెరకెక్కిస్తున్నారు. మోహన్‌బాబు నిర్మిస్తున్నారు. ఇటీవల జరిగిన షెడ్యూల్‌లో బాలీవుడ్ హీరో అక్షయ్‌కుమార్ పాల్గొన్నారు. అక్షయ్ ఈ చిత్రంలో శివుడి పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. నందీశ్వరుడి పాత్రను ప్రభాస్ పోషించనున్నట్లు ప్రచారం సాగుతోంది. వీరితో పాటు మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్, ఆర్.శరత్‌కుమార్, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. స్టీఫెన్ దేవస్సే, మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. 'కన్నప్ప' చిత్రం అత్యధిక భాగాన్ని న్యూజిలాండ్‌లో చిత్రీకరించారు. ప్రస్తుతం ముగింపు దశ చిత్రీకరణలో ఉన్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది.

# సూపర్ మ్యాన్‌గా అరవింద్ కృష్ణ



హైదరాబాద్,జూన్ 7 అక్షరం న్యూస్)
టాలీవుడ్ యాక్టర్ అరవింద్ కృష్ణ బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నాడని తెలిసిందే. అరవింద్ కృష్ణ హీరోగా నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ ఏ మాస్టర్ పీస్ . సుకు పూర్వజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. తెలుగు సూపర్ హీరోగా వస్తోన్న ఈ సినిమా నుంచి నేనేంటో, నేనెవరో ఇదే.. గేమ్ ఆన్.. అంటూ లాంఛ్ చేసిన లుక్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. చాలా రోజుల తర్వాత ఈ మూవీ అప్‌డేట్ అందించింది అరవింద్ కృష్ణ టీం. పురాణాల నుంచి కొత్త సూపర్ హీరో ఉద్భవించాడు. టీజర్ లాంచ్ ఈవెంట్‌తో మాస్టర్‌పీస్ సూపర్ హీరో యూనివర్స్‌ను లాంఛ్ చేస్తోందంటూ టీజర్ అప్‌డేట్ అందించారు. తాజా లుక్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో అరవింద్ కృష్ణ సూపర్ మ్యాన్‌గా అలరించబోతున్నట్టు ఇప్పటికే విడుదల చేసిన లుక్స్ చెబుతున్నాయి. ఏ మాస్టర్ పీస్‌లో మనీష్ గిలాడా విలన్‌గా నటిస్తున్నాడు. ఇంతకీ ఈ సూపర్ విలన్‌ను డైరెక్టర్ ఎలా చూపించబోతున్నాడనేది సస్పెన్స్ నెలకొంది. ఏ మాస్టర్ పీస్ నుంచి లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ మూవీలో బిగ్‌బాస్ ఫేం అషు రెడ్డి ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ చిత్రాన్ని సినిమా బండి ప్రొడక్షన్ బ్యానర్‌పై శ్రీకాంత్ కండ్రగుల తెరకెక్కిస్తున్నాడు. అరవింద్ కృష్ణ దీంతోపాటు వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో అండర్ వరల్డ్ బిలియనీర్స్ లో కూడా నటిస్తున్నాడు. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీని గగన్ గోపాల్ ముల్కా డైరెక్ట్ చేస్తున్నాడు. ఇప్పటికే లాంఛ్ చేసిన సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ మూవీ కొత్త అప్‌డేట్ రావాల్సి ఉంది.

# విదేశాల్లో కల్కి క్రేజీ అదుర్స్

**విడుదలకు ముందే భారీగా టిక్కెట్ల బుకింగ్**

హైదరాబాద్,జూన్ 7 అక్షరం న్యూస్)
సినీ ప్రియులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్న సినిమా 'కల్కి 2898 ఏడీ'. ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఓవర్సీస్‌లో ఈ సినిమా జూన్ 26నే విడుదల కానుంది. అక్కడ దీని అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయగా టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. విదేశాల్లో ఈ చిత్రాన్ని 124 లోకేషన్లలో విడుదల చేయనున్నారు. ఇప్పటి వరకు 116 థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయగా ఒక్కరోజులోనే 4933 టికెట్స్ అమ్ముడయ్యాయి. త్వరలోనే థియేటర్ల సంఖ్య పెంచనున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్ అశ్వత్థామ పాత్రలో కనిపించనున్న సంగతి తెలిసిందే. తాజాగా ఆయన తన బ్లాగ్‌లో షేర్ చేసిన ఓ అప్‌డేట్ అభిమానుల్లో జోష్ నింపుతోంది. 'మరో బిజీ డే. నా అప్‌కమింగ్ సినిమాలోని పాటకు సంబంధించిన పనుల్లో బిజీగా ఉన్నాను. త్వరలోనే అది మీ ముందుకు రానుంది' అని తెలిపారు. దీంతో కల్కి (ఐజీ÷ఖతి 2898 ంఆ) పోస్ట్ ప్రొడక్షన్ పనులే అని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ చిత్రబృందం కూడా అమితాబ్‌కు



సంబంధించిన కొత్త పోస్టర్‌ను పంచుకొని జూన్ 10న ట్రైలర్ రానున్నట్లు తెలిపింది. ప్రభాస్ (ఖసజీశిరజీబ) సరసన దీపిక పదుకొణె నటిస్తుండగా.. సీనియర్ హీరో కమల్ హాసన్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. అలాగే పశుపతి, దిశా పటానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# రామ్‌చరణ్ ఫ్యాన్‌గా మారిన అలెగ్జాండర్ అలెక్స్

హైదరాబాద్,జూన్ 7 అక్షరం న్యూస్)
గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద సూపర్ క్రేజ్ సంపాదించుకొని ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న అతి కొద్ది మంది టాలీవుడ్ యాక్టర్లలో ఒకడు రాంచరణ్ . ఆర్‌ఆర్‌ఆర్ సినిమాతో వరల్డ్‌వైడ్‌గా అదిరిపోయే స్టార్ ఇమేజ్‌తో గ్లోబల్ స్టార్‌గా మారిపోయాడు. రాంచరణ్‌కు ఇప్పటికే చాలా మంది సెలబ్రిటీలు అభిమానులుగా మారిపోయారని తెలిసిందే. తాజాగా ఈ జాబితాలో అమెరికన్ పాపులర్ డీజే బ్యాండ్ ది చైన్ స్మోకర్స్ చేరిపోయింది. ది చైన్ స్మోకర్స్ మెంబర్ అలెగ్జాండర్ అలెక్స్ ఓ షోలో ఈ విషయాన్ని చెప్పాడు. మీకు ఒకవేళ అవకాశమొస్తే ఏ బాలీవుడ్ లేదా భారతీయ నటుడితో పనిచేయాలనుకుంటున్నారు.. అని ది చైన్ స్మోకర్స్ మెంబర్ అలెగ్జాండర్ అలెక్స్ పాల్‌ను అడిగాడు యాంకర్. దీనికి రాంచరణ్ అని సమాధానం ఇచ్చాడు అలెక్స్ . ఆర్‌ఆర్‌ఆర్‌లో నమ్మశక్యం కాని యాక్టింగ్‌తో అదరగొట్టేశాడని అన్నాడు. ఈ కామెంట్స్‌తో రాంచరణ్ క్రేజ్ ఏ రేంజ్‌లో పెరిగిపోయిందో మరోసారి అర్థమవుతుంది. రాంచరణ్ ప్రస్తుతం ఆర్‌సి 15గా వస్తోన్న గేమ్ చేంజర్ షూటింగ్‌ను పూర్తి చేసే పనిలో ఉన్నాడని తెలిసిందే. మరోవైపు బుచ్చిబాబు సాన దర్శకత్వంలో ఆర్‌సీ 16గా స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న సినిమాలో కూడా నటిస్తున్నాడు. ఈ మూవీని సుకుమార్ రైటింగ్స్‌-మైత్రీ మూవీ మేకర్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. దీంతోపాటు హోం బ్యానర్ సుకుమార్ రైటింగ్స్‌పై సుకుమార్ దర్శకత్వంలో ఆర్‌సీ 17లో కూడా నటిస్తు?న్నాడు.



# శంకర్, అజిత్ కాంబినేషన్ సూపర్

హైదరాబాద్,జూన్ 7 అక్షరం న్యూస్)
సినీ ఇండస్ట్రీలో అప్పుడప్పుడు కొన్ని క్రేజీ కాంబినేషన్స్‌కు సంబంధించిన వార్తలు తెరపైకి వస్తుంటాయని తెలిసిందే. ఇప్పుడలాంటి వార్తే ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఇంతకీ ఆ క్రేజీ కాంబో ఏంటనుకుంటున్నారా..? తల అజిత్‌కుమార్ , స్టార్ డైరెక్టర్ శంకర్. ఈ ఇద్దరు స్టార్ సెలబ్రిటీలు గత వారం చెన్నైలో కలిశారని, వీరి కలయికలో సినిమా వచ్చే అవకాశాలున్నాయని ఇండస్ట్రీ సర్కిల్‌లో ఇంట్రెస్టింగ్ గాసిప్ ఒకటి హల్ చల్ చేస్తోంది. ఇద్దరి మధ్య చర్చలు సఫలమయ్యాయని, అన్నీ కుదిరితే త్వరలోనే గుడ్ న్యూస్ వినే టైం రాబోతుందని జోరుగా టాక్ నడుస్తోంది. దీనిపై ఏదైనా అప్‌డేట్ వస్తుందేమో చూడాలంటున్నారు మూవీ లవర్స్. ఇదే నిజమైతే ఈ ఇద్దరి కాంబోలో రాబోతున్న తొలి ప్రాజెక్ట్ కానుంది. అజిత్‌కుమార్, శంకర్ ప్రస్తుతం తమ తమ సినిమాలతో బిజీగా ఉన్నారు. శంకర్ భారతీయుడు సీక్వెల్ కమల్ హాసన్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ఇండియన్ 2తోపాటు రాంచరణ్ నటిస్తోన్న గేమ్‌చేంజర్ సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఈ రెండు సినిమాలు విడుదల తర్వాత మరి అజిత్ కుమార్ సినిమాపై ఏదైనా వార్త బయటకు వస్తుందేమో చూడాలంటున్నారు. అజిత్‌కుమార్ ప్రస్తుతం మగిజ్ తిరుమేని విద్యాముయార్చి సినిమా చేస్తుండగా.. షూటింగ్ దశలో ఉంది. ఈ





మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. బాలీవుడ్ స్టార్ యాక్టర్ సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. అజిత్‌కుమార్ మరోవైపు గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలో కూడా నటిస్తున్నాడు.

# మోడీతో అకీరా..ఆనందం పట్టలేకపోతున్నా

**ఎమోషనల్ పోస్ట్ పెట్టిన రేణూదేశాయ్**

హైదరాబాద్,జూన్ 7 అక్షరం న్యూస్)
ఆంధ్ర ఎన్నికల్లో పవన్ కల్యాణ్ అఖండ విజయం సాధించినప్పటి నుంచి అకీరా తండ్రితోనే ఉంటున్నారు. అతడిని రాజకీయ ప్రముఖులకు పరిచయం చేస్తున్నారు పవన్. తాజాగా ప్రధాని మోదీని వీరు కలిసిన విషయం తెలిసిందే. దీనిపై తల్లి రేణు దేశాయ్ ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు.'నాకు మొదటి నుంచి భాజపా అంటే అభిమానం. మోదీ పక్కన నా కుమారుడిని చూస్తుంటే ఎంతో ఆనందంగా, ఎమోషనల్‌గా ఉంది. దానిని మాటల్లో వర్ణించలేను. మోదీ గారిని కలిశాక అకీరా నాకు ఫోన్ చేసి తన అనుభూతిని పంచుకున్నాడు. ఆయన చాలా గొప్ప వ్యక్తి అని. తన చుట్టూ ఓ పాజిటివ్ వైబ్ ఉందని చెప్పాడు' అని రాసుకొచ్చారు. తాజాగా జరిగిన ఎన్డీయే కూటమి నేతల సమావేశానికి పవన్ తన కుటుంబంతో సహా హాజరయ్యారు.



తన కుమారుడు అకీరాను సైతం దిల్లీకి తీసుకెళ్లారు. కూటమి నేతల భేటీ ముగిసిన అనంతరం మోదీకి తన కుటుంబాన్ని పరిచయం చేశారు. ఈ సందర్భంగా అకీరా ప్రధాని మోదీకి నమస్కరిస్తుండగా అతడి భుజంపై చేయి వేసి మోదీ మాట్లాడుతున్న ఫొటోలు వైరల్ అవుతున్నాయి. వీటినే ఇన్‌స్టాలో రేణూ దేశాయ్ పంచుకున్నారు.

# పాకిస్థాన్‌పై అమెరికా సంచలన విజయం

**టీ20 ప్రపంచకప్ 2024లో పాకిస్థాన్‌పై అమెరికా సంచలన విజయం**

హైదరాబాద్,జూన్ 7 అక్షరం న్యూస్)

సాధించిన విషయం తెలిసిందే. ముందుగా ఇరు జట్ల స్కోర్లు సమం కావడంతో మ్యాచ్ టై కాగా..ఆపై సూపర్ ఓవర్‌లో యూఎస్ అద్భుత విజయం సాధించింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమిష్టిగా రాణించిన అమెరికా.. ఊహించని విజయాన్ని అందుకుని అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే అమెరికా విజయంలో ఓ భారత హీరో ఉన్నాడు. 14 ఏళ్ల క్రితం తన బౌలింగ్‌తో పాకిస్థాన్‌కు చుక్కలు చూపించిన అతడు.. ఇప్పుడు మళ్లీ చెమటలు పట్టించాడు. ఎంతో ఒత్తిడిలోనూ అద్భుతంగా బౌలింగ్ చేసి.. అమెరికాకు సూపర్ విక్టరీ అందించాడు. అతడు మరెవరో కాదు.. ముంబైలో పుట్టి పెరిగిన సౌరభ్ నేత్రావల్కర్. ఇంతకీ ఈ సౌరభ్ ఎవరో తెలుసుకుందాం. 1991 అక్టోబరు 16న ముంబైలో సౌరభ్ నేత్రావల్కర్ జన్మించాడు. చిన్నప్పటి నుంచే అతడికి క్రికెట్‌పై ఆసక్తి ఎక్కువ. ఎంతో కష్టపడి భారత్ అండర్-19 జట్టులో చోటు సంపాదించాడు. 2010లో అండర్-19 భారత జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. భారత సీనియర్ ఆటగాళ్లు కేఎల్ రాహుల్, మయాంక్ అగర్వాల్, జయ్‌దేవ్ ఉనద్కత్, సందీప్ శర్మ, హర్షల్ పటేల్ వంటి ఆటగాళ్లతో కలిసి ఆడాడు. కొంతకాలం ముంబైకి రంజీల్లో ప్రాతినిధ్యం వహించాడు. అయితే భారత్‌లో తీవ్రమైన పోటీ కారణంగా



టీమిండియాలో చోటు దక్కించుకోలేకపోయాడు. భారత్ జాతీయ జట్టుకు ఆడే అవకాశాలు రాకపోవడంతో సౌరభ్ నేత్రావల్కర్ తిరిగి చదువుపై దృష్టి సారించాడు. 23 ఏళ్ల వయసులో 2015లో ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. కార్నెల్ యూనివర్సిటీలో ఎంఎస్ పూర్తి చేసి.. సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో చేరాడు. జాబ్ చేస్తున్నా.. ఆటపై ఇష్టాన్ని మాత్రం వదులుకోలేదు. అక్కడ టోర్నీలు ఆడుతూ సత్తాచాటాడు. ఎట్టకేలకు 2019లో అమెరికా తరఫున అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. యూఏఈపై సౌరభ్ తొలి మ్యాచ్ ఆడాడు. ఆపై యూఎస్ జట్టుకు కొంతకాలం కెప్టెన్‌గా వ్యవహరించాడు.

టీ20 ప్రపంచకప్ 2024లో అమెరికా తరఫున ఆడేందుకు సౌరభ్ నేత్రావల్కర్‌కు అవకాశం దక్కింది. కెనడాలో జరిగిన మ్యాచ్‌లో 2 ఓవర్లు వేసి 16 రన్స్ ఇచ్చాడు. పాకిస్థాన్‌పై మాత్రం చెలరేగాడు. తన కోటా నాలుగు ఓవర్లలో 18 రన్స్ ఇచ్చి 2 వికెట్స్ పడగొట్టాడు. అంతేకాదు సూపర్ ఓవర్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసి 13 రన్స్ ఇచ్చి అమెరికాకు అద్భుత విజయాన్ని అందించాడు. దాంతో సౌరభ్ పేరు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇప్పటివరకు అమెరికా తరఫున 48 వన్డేలు, 29 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ప్రపంచకప్ టోర్నీకి ప్రాతినిధ్యం ఇస్తున్న నేపథ్యంలో అమెరికా నేరుగా అర్హత సాధించిన విషయం తెలిసిందే.







## పాక్‌కు షాకిచ్చిన యూఎస్ బౌలర్ భారతీయుడే

హైదరాబాద్,జూన్ 7 అక్షరం న్యూస్)

టీ20 ప్రపంచకప్ 2024లో పాకిస్థాన్‌పై అమెరికా సంచలన విజయం సాధించిన విషయం తెలిసిందే. ముందుగా ఇరు జట్ల స్కోర్లు సమం కావడంతో మ్యాచ్ టై కాగా.. ఆపై సూపర్ ఓవర్‌లో యూఎస్ అద్భుత విజయం సాధించింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమిష్టిగా రాణించిన అమెరికా.. ఊహించని విజయాన్ని అందుకుని అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే అమెరికా విజయంలో ఓ భారత హీరో ఉన్నాడు. 14 ఏళ్ల క్రితం తన బౌలింగ్‌తో పాకిస్థాన్‌కు చుక్కలు చూపించిన అతడు.. ఇప్పుడు మళ్లీ చెమటలు పట్టించాడు. ఎంతో ఒత్తిడిలోనూ అద్భుతంగా బౌలింగ్ చేసి.. అమెరికాకు సూపర్ విక్టరీ అందించాడు. అతడు మరెవరో కాదు.. ముంబైలో పుట్టి పెరిగిన సౌరభ్ నేత్రావల్కర్. ఇంతకీ ఈ సౌరభ్ ఎవరో తెలుసుకుందాం. 1991 అక్టోబరు 16న ముంబైలో సౌరభ్ నేత్రావల్కర్ జన్మించాడు. చిన్నప్పటి నుంచే అతడికి క్రికెట్‌పై ఆసక్తి ఎక్కువ. ఎంతో కష్టపడి భారత్ అండర్-19 జట్టులో చోటు సంపాదించాడు. 2010లో అండర్-19 భారత జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. భారత సీనియర్ ఆటగాళ్లు కేఎల్ రాహుల్, మయాంక్ అగర్వాల్, జయ్‌దేవ్ ఉనద్కత్, సందీప్ శర్మ, హర్షల్ పటేల్ వంటి ఆటగాళ్లతో కలిసి ఆడాడు. కొంతకాలం ముంబైకి రంజీల్లో ప్రాతినిధ్యం వహించాడు. అయితే భారత్‌లో తీవ్రమైన పోటీ కారణంగా టీమిండియాలో చోటు దక్కించుకోలేకపోయాడు. భారత్ జాతీయ జట్టుకు ఆడే అవకాశాలు రాకపోవడంతో సౌరభ్ నేత్రావల్కర్ తిరిగి చదువుపై దృష్టి సారించాడు. 23 ఏళ్ల వయసులో 2015లో ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. కార్నెల్ యూనివర్సిటీలో ఎంఎస్ పూర్తి చేసి.. సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో చేరాడు. జాబ్ చేస్తున్నా.. ఆటపై ఇష్టాన్ని మాత్రం వదులుకోలేదు. అక్కడ టోర్నీలు ఆడుతూ సత్తాచాటాడు. ఎట్టకేలకు 2019లో అమెరికా తరఫున అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. యూఏఈపై సౌరభ్ తొలి మ్యాచ్ ఆడాడు. ఆపై యూఎస్ జట్టుకు కొంతకాలం కెప్టెన్‌గా వ్యవహరించాడు. టీ20 ప్రపంచకప్ 2024లో అమెరికా తరఫున ఆడేందుకు సౌరభ్ నేత్రావల్కర్‌కు అవకాశం దక్కింది. కెనడాలో జరిగిన మ్యాచ్‌లో 2 ఓవర్లు వేసి 16 రన్స్ ఇచ్చాడు. పాకిస్థాన్‌పై మాత్రం చెలరేగాడు. తన కోటా నాలుగు ఓవర్లలో 18 రన్స్ ఇచ్చి 2 వికెట్స్ పడగొట్టాడు. అంతేకాదు సూపర్ ఓవర్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసి 13 రన్స్ ఇచ్చి అమెరికాకు అద్భుత విజయాన్ని అందించాడు. దాంతో సౌరభ్ పేరు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇప్పటివరకు అమెరికా తరఫున 48 వన్డేలు, 29 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ప్రపంచకప్ టోర్నీకి ప్రాతినిధ్యం ఇస్తున్న నేపథ్యంలో అమెరికా నేరుగా అర్హత సాధించిన విషయం తెలిసిందే.

## పాకిస్థాన్ చెత్త రికార్డ్!

హైదరాబాద్,జూన్ 7 అక్షరం న్యూస్)

టీ20 ప్రపంచకప్ 2024లో ఘోర పరాజయాన్ని ఎదుర్కొన్న పాకిస్థాన్ జట్టు తమ పేరిట చెత్త రికార్డును లిఖించుకుంది. ఆతిథ్య అమెరికా జట్టుతో గురువారం అర్ధరాత్రి జరిగిన హోరాహోరీ మ్యాచ్‌లో పాకిస్థాన్ ఓటమిపాలైంది. సూపర్ ఓవర్‌కు దారితీసిన ఈ మ్యాచ్‌లో పసికూన అమెరికా చేతిలో పాకిస్థాన్ చిత్తయ్యింది. ఈ ఓటమితో టీ20 ప్రపంచకప్‌ల్లో టై అయిన రెండు మ్యాచ్‌ల్లో పరాజయం పొందిన జట్టుగా పాకిస్థాన్ అప్రతిష్టను మూటగట్టుకుంది. అరంగేట్ర టీ20 ప్రపంకప్‌లో భారత్‌తో జరిగిన తొలి మ్యాచ్ టై అవ్వగా.. బౌల్ ఔట్‌లో పాకిస్థాన్ ఓటమిపాలైంది. అప్పటి సూపర్ ఓవర్ నిబంధనను లేకపోవడంతో ఫలితాన్ని బౌల్ ఔట పద్దతిన తేల్చారు. తెలివిగా ఆలోచించిన ధోనీ స్పిన్నర్లతో బౌలింగ్ చేయించి ఫలితాన్ని రాబట్టాడు. 17 ఏళ్ల తర్వాత తాజా టీ20 ప్రపంచకప్‌లో అమెరికాతో టై చేసుకున్న పాకిస్థాన్.. సూపర్ ఓవర్‌లో విజయాన్ని అందుకోలేకపోయింది. టీ20 ప్రపంచకప్ చరిత్రలో నాలుగేసార్లు సూపర్ ఓవర్‌తో ఫలితం తేల్చాల్సి వచ్చింది. 2012లో కివీస్‌పై, శ్రీలంక, విండీస్‌పై న్యూజిలాండ్, ఈ ఏడాది ఒమన్‌పై నమీబియా సూపర్ ఓవర్‌లో గెలిచాయి. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 159 పరుగులు చేసింది. కెప్టెన్ బాబర్ అజామ్ ( 43 బంతుల్లో, 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 44), షాదాబ్ ఖాన్ ( 25 బంతుల్లో, 1 ఫోర్, 3 సిక్సర్లతో 40) రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. అమెరికా బౌలర్లలో కెంజిగె (3/30), సౌరభ్ నేత్రావల్కర్ (2/18) నిప్పులు చెరిగారు. అనంతరం





అమెరికా నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి సరిగ్గా 159 పరుగులే చేసింది. దాంతో ఇరు జట్ల స్కోర్లు టై అయ్యాయి. యూఎస్ఏ కెప్టెన్ మొనాన్క్ పటేల్ (38 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్సర్‌తో 50), ఆరోన్ జోన్స్ (26 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 36 నాటౌట్), ఆండ్రీస్ గౌస్ (26 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్సర్ 35) సత్తా చాటారు. మహమ్మద్ అమీర్, నసీమ్ షా, హారిస్ రౌఫ్ తలో వికెట్ తీసారు. ఆఖరి ఓవర్‌లో అమెరికా విజయానికి 15 పరుగులు అవసమవ్వగా.. హ్యారీస్ రౌఫ్ డిఫెండ్ చేయలేకపోయాడు. తొలి మూడు బంతులను కట్టుదిట్టంగా వేసిన హ్యారీస్ రౌఫ్.. మూడు పరుగులే ఇచ్చాడు. అయితే నాలుగో బంతిని ఆరోన్ జోన్స్ సిక్సర్ బాది.. ఐదో బంతికి సింగిల్ తీసాడు. చివరి బంతికి 5 పరుగులు అవసమరమవ్వగా.. నితీష్ కుమార్ బౌండరీ బాది టై చేశాడు. సూపర్ ఓవర్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన అమెరికా వికెట్ నష్టానికి 18 పరుగులు చేసింది. మూడు బంతులను కట్టుదిట్టంగా వేసి ఏడు పరుగులే ఇచ్చిన మహమ్మద్ అమీర్.. ఆ తర్వాత వైడ్ యార్కర్లు వేసే ప్రయత్నంలో ఏడు పరుగులను వైడ్స్ రూపంలో సమర్పించుకున్నాడు. అనంతరం 19 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ వికెట్ కోల్పోయి 13 పరుగులే చేసి ఓటమిపాలైంది. అమెరికా పేసర్ సౌరభ్ నేత్రావల్కర్ కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి సంచలన విజయాన్ని అందించాడు.

## పాకిస్థాన్ జట్టులో విభేదాలు..



హైదరాబాద్,జూన్ 7 అక్షరం న్యూస్)

టీ20 ప్రపంచకప్ 2024 టోర్నీని మాజీ ఛాంపియన్ పాకిస్థాన్ ఓటమితో ప్రారంభించింది. పసికూన అమెరికా చేతిలో అనూహ్య రీతిలో ఓటమిపాలైంది. సూపర్ ఓవర్‌కు దారి తీసిన ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకుంది. గురువారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 159 పరుగులు చేసింది. కెప్టెన్ బాబర్ అజామ్ ( 43 బంతుల్లో, 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 44), షాదాబ్ ఖాన్ ( 25 బంతుల్లో, 1 ఫోర్, 3 సిక్సర్లతో 40) రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. అమెరికా బౌలర్లలో కెంజిగె (3/30), సౌరభ్ నేత్రావల్కర్ (2/18) నిప్పులు చెరిగారు. అనంతరం అమెరికా నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి సరిగ్గా 159 పరుగులే చేసింది. దాంతో ఇరు జట్ల స్కోర్లు టై అయ్యాయి.యూఎస్ఏ కెప్టెన్ మొనాన్క్ పటేల్ (38 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్సర్‌తో 50), ఆరోన్ జోన్స్ (26 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 36 నాటౌట్), ఆండ్రీస్ గౌస్ (26 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్సర్ 35) సత్తా చాటారు. మహమ్మద్ అమీర్, నసీమ్ షా, హారిస్ రౌఫ్ తలో వికెట్ తీసారు. సూపర్ ఓవర్‌లో అమెరికా 18 పరుగులు చేయగా.. పాకిస్థాన్ 13 పరుగులే చేసి ఓటమిపాలైంది. అయితే ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టులోని విభేదాలు బయటపడ్డాయి. పాకిస్థాన్ ఆటగాళ్లు రెండు గ్రూప్‌లుగా విడిపోయినట్లు స్పష్టమైంది. ముఖ్యంగా మహమ్మద్ అమీర్, బాబర్ ఆజామ్ మధ్య సఖ్యత లేనట్లు స్పష్టంగా అర్థమైంది. మ్యాచ్ మధ్యలో అమీర్ ఇచ్చిన సలహాను బాబర్ ఆజామ్ పట్టించుకోలేదు. అమెరికా బ్యాటింగ్ సందర్భంగా 15వ ఓవర్‌లో నాలుగు పరుగులే ఇచ్చి వికెట్ తీసిన అమీర్.. పేసర్లతోనే బౌలింగ్ చేయించాలని బాబర్ ఆజామ్‌కు సూచించాడు. యూఎస్ఏ బ్యాటర్ జోన్స్ స్పిన్‌ను బాగా ఆడుతున్నాడని, పేసర్లు అయితే అతన్ని కట్టడి చేయగలరని చెప్పాడు. కానీ ఈ సలహాను పట్టించుకొని బాబర్ ఆజామ్ షాదాబ్ ఖాన్‌తో బౌలింగ్ చేయించాడు. అతని బౌలింగ్‌లో అమెరికా బ్యాటర్లు 11 పరుగులు పిండుకున్నాడు. అమీర్ మాట విని పేసర్లతో బౌలింగ్ చేయించి ఉంటే జోన్స్ ఔటయ్యేవాడని, అప్పుడు పాక్ గెలిచేదని ఆ జట్టు ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. మహమ్మద్ అమీర్ సలహాకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు. పాకిస్థాన్ ఆటగాళ్ల మధ్య సఖ్యత లేదని ఆరోపిస్తున్నారు.

## 1999 ప్రపంచ కప్ చరిత్రను పాకిస్తాన్ జట్టు మరోసారి పునారావృతం చేసింది

హైదరాబాద్,జూన్ 7 అక్షరం న్యూస్)



అమెరికాపై పాకిస్థాన్ ఓటమి తర్వాత క్రికెట్ ప్రపంచంలో కలకలం రేగింది. క్రికెట్ నిపుణులతో పాటు అభిమానులు కూడా బాబర్ అండ్ కంపెనీపై నిరంతరం విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ క్రమంలో పాకిస్థాన్ క్రికెట్ జట్టు మాజీ ఫాస్ట్ బౌలర్ షోయబ్ అక్తర్ ప్రకటన కూడా తెరపైకి వచ్చింది. సోషల్ మీడియాలో తన వీడియోల పంచుకున్నారు. ఈ ఓటమి తనకు చాలా బాధ, నిరాశగా ఉందని చెప్పాడు. 'పాకిస్థాన్‌కు ఈ ఓటమి నిరాశపరిచింది. అమెరికా చేతిలో ఓడిపోవడంతో మా జట్టుకు ఇది శుభారంభం కాదు. 1999 ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్‌తో జరిగినట్లుగానే మరోసారి చరిత్రను పునరావృతం చేశాం. పాకిస్తాన్ ఎప్పుడూ విజయం కోసం పోటీ పడలేదు. అక్తర్ కూడా %ఖూా% జట్టు యొక్క అద్భుతమైన ఆటను ప్రశంసించాడు. తన అభిప్రాయాన్ని మరింత ముందుకు తీసుకువెళుతూ.. పాకిస్థాన్‌పై అమెరికా చాలా బాగా ఆడింది. మ్యాచ్ సమయంలో అమీర్, షాహీన్ తమ వంతు ప్రయత్నం చేశారు. అమీర్, షాహీన్, షా, రౌఫ్ చతుష్టయం కూడా పాకిస్థాన్‌ను విజయపథంలో నడిపించలేకపోయింది. ' అని ఆయన పేర్కొన్నారు. పాకిస్థాన్ జట్టు %ఖూా%పై అత్యుత్తమ ఫాస్ట్ బౌలింగ్ యూనిట్‌తో మైదానంలోకి ప్రవేశించింది. అయితే ఈ పేస్ క్వార్టెట్ కూడా జట్టును విజయపథంలో నడిపించలేకపోయింది. హరీస్ రవూఫ్ నటనను పక్కన పెడితే.. మహ్మద్ అమీర్, షాహీన్ అఫ్రిది, నసీమ్ షాల ప్రదర్శన ప్రశంసనీయం. జట్టు తరఫున, మహ్మద్ అమీర్ 4 ఓవర్లు బౌలింగ్ చేస్తూ 25 పరుగులు చేసి విజయాన్ని సాధించాడు. నసీమ్ షా 4 ఓవర్లలో 26 పరుగులిచ్చి ఒక వికెట్ తీశాడు.

## చరిత్ర సృష్టించిన బాబర్ ఆజమ్..

హైదరాబాద్,జూన్ 7 అక్షరం న్యూస్)

పాకిస్తాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్ అరుదైన రికార్డు ఖాతాలో వేసుకున్నాడు. అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా బాబర్ చరిత్ర సృష్టించాడు. టీ20 ప్రపంచకప్ 2024 గ్రూప్-ఏలో భాగంగా డల్లాస్ వేదికగా అమెరికాతో జరిగిన మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ చేయడంతో ఈ ఘనతను అందుకున్నాడు. ఇప్పటివరకు 120 టీ20 మ్యాచ్‌లు ఆడిన బాబర్.. 4067 పరుగులు సాధించాడు. ఇందులో మూడు సెంచరీలు, 37 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ ఉన్నాడు. విరాట్ 117 టీ20 మ్యాచ్‌ల్లో 4037 రన్స్ చేశాడు. అమెరికాతో మ్యాచ్‌కు రెండో స్థానంలో ఉన్న బాబర్ ఆజమ్.. 16 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద కోహ్లీని దాటాడు. ఈ జాబితాలో టీమిండియా ఓపెనర్ రోహిత్ శర్మ మూడో స్థానంలో ఉన్నాడు. రోహిత్ 152 మ్యాచ్‌ల్లో 4027 పరుగులు చేశాడు. ఈ ముగ్గురి మధ్య పరుగుల తేడా పెద్దగా లేకపోవడంతో.. టీ20 ప్రపంచకప్ 2024లో బాబర్ రికార్డు బద్దలయ్యే అవకాశాలు ఉన్నాయి. అమెరికాతో జరిగిన మ్యాచ్‌లో పాకిస్తాన్ ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో ఇరు జట్లు సమంగా పోరాడనప్పటికి.. సూపర్ ఓవర్‌లో పాక్‌కు భంగపాటు తప్పలేదు. మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. అమెరికా నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 159 పరుగులు చేసింది. సూపర్ ఓవర్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన యూఎస్ 18 పరుగులు చేయగా.. పాక్ 13 మాత్రమే చేసి ఓటమిపాలైంది.

## వాహనాల పన్ను చెల్లించాలి....!

**- జిల్లా రవాణా శాఖ అధికారి వీ లక్ష్మణ్.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జూన్ - 07 (అక్షరం న్యూస్):** జిల్లాలోని వాణిజ్య, వాణిజ్యేతర వాహనదారులు తమ వాహన పన్ను రవాణా శాఖకు చెల్లించాలని జిల్లా రవాణా శాఖ అధికారి వీ లక్ష్మణ్ పేర్కొన్నారు. పన్ను చెల్లించన్ని వాహనాలు తనిఖీల్లో పట్టుబడితే సంబంధిత వాహనం పన్నుపై అపరాధ రుసుం మొదటి నెల 50 శాతం, రెండో నెల 100 శాతం, మూడో నెలలో 200 శాతం అదనంగా వసూలు చేస్తామని స్పష్టం చేశారు. జిల్లాలోని వాణిజ్య, వాణిజ్యేతర వాహనదారులు గమనించి సకాలంలో తమ వాహన పన్నును చెల్లించాలని సూచించారు.

## మట్టి మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవాలని తాసిల్దార్‌కు వినతి




**ఓదెల/ పెద్దపల్లి జూన్ 07(అక్షరం న్యూస్) :** రాత్రి వేళల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలనిశుక్రవారం ఓదెల తహశీల్దార్ బి యాకన్నకు వినతి పత్రం ఇచ్చిన సిపిఐ నేత కోడెం స్వామిఈ సందర్భంగా స్వామి మీడియాతో మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి చెరువు నుంచి అర్ధ రాత్రి పూట లారీలు, టిప్పర్లలో ఓదెల మండలం లోని కనగర్తి మీదుగా దొంగచాటుగా పెద్ద ఎత్తున అక్రమ మట్టి రవాణా చేస్తున్నారని అనుమతుల పేరిట పొద్దంతా మట్టి రవాణా చేసుకునే అవకాశం ఉన్నా నిబంధనలకు విరుద్ధంగా రాత్రిపూట తెల్లవార్లు మట్టి తరలించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. సంబంధిత అధికారులు పగలు మాత్రమే మట్టి తరలింపునకు అనుమతులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. అధికారులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధుల అండతోనే జోరుగా అక్రమ మట్టి రవాణా సాగుతున్నట్లు ఆరోపించారు ఇప్పటికైనా సంబంధించిన అధికారులు మట్టి మాఫీయా పై చర్యలు తీసుకోవాలని స్వామి డిమాండ్ చేశారు.

## రామగుండం బీజేపీ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన రాష్ట్ర అధిష్ఠానం

**- పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**




**జ్యోతి నగర్ జూన్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** బీజేపీ ఎంపీ ఎన్నిక విషయమై గోదావరిఖని బీజేపీ కార్యాలయం లో రామగుండం అసెంబ్లీ స్థాయి సమీక్షా సమావేశం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి నిర్వహించారు. ప్రతి మండలంలోని ప్రతి బూత్ ల నుండి పనితీరు ని మండల అధ్యక్షులు, ఇంఛార్జి లతో సమీక్ష నిర్వహించారు. ఒక్కొక్క బూత్ నుండి ఓటింగ్ సరళి, వచ్చిన ఓట్లను ఓటు బ్యాంక్ గా మలుచుకునే స్థాయి, తగ్గిన ఓట్లకు కారణాలు అడిగి తెలుసుకున్నారు. దాన్ని రాబోయే స్థానిక ఎన్నికల్లో ఏ విధంగా అధిగమించాలని చూస్తున్నారు అనే విషయాలను క్షుణ్ణంగా విచారణ చేశారు. 65 బూత్ లలో కాంగ్రెస్ కంటే బీజేపీ కి ఎక్కువ ఓట్లు తెప్పించిన నాయకుల కృషి ని అభినందించారు.సమీక్ష అనంతరం బీజేపీ ఇంఛార్జి కందుల సంధ్యారాణి మరియు మండల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి నాయకుల దగ్గరి నుండి కింద స్థాయి బూత్ నాయకుల దాకా ప్రతి ఒక్కరూ శాయశక్తులా కష్టపడిన విధానం ఎన్నికల ఫలితాల్లో ప్రస్ఫుటమయ్యింది. రాష్ట్ర అధిష్ఠానం రామగుండం పనితీరుపై సంతోషం వ్యక్తం చేసింది అని సునీల్ రెడ్డి తెలిపారు. 6 నెలల్లో 57 వేల మెజారిటీ పూర్తిగా తగ్గించి అది భారాస వైపు మల్లకుండా చూసిన కందుల సంధ్యారాణి నాయకత్వాన్ని కొనియాడారు.బీజేపీ అర్బన్ కే పరిమితం అనే ముద్ర ని అంతార్గాం, పాలకుర్తి మండలాల్లోని ప్రజలు పెద్ద ఎత్తున బీజేపీ వైపు నిలబడేలా చేసిన విధానం ఇలాగే కొనసాగించండి అని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ ఇంఛార్జి కందుల సంధ్యారాణి కో ఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్, మండల ఇన్చార్జ్ తోట కుమార్ స్వామి, సుల్వ లక్ష్మినర్సయ్య, కోమల మహేష్, మండల అధ్యక్షులు కోడూరి రమేష్, గోపగోని నవీన్ గౌడ్, మిట్టపల్లి సతీష్, గుండబోయిన భూమయ్య, బాణాల స్వామి పాల్గొన్నారు.

## అరుదైన క్రీడా కళాకారుడు చంద్రపాల్..

**- ఉద్యోగ విరమణ సన్మాన సభలో ప్రశంసలు**



**జ్యోతి నగర్ జూన్పె 7 ద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఒక వ్యక్తి కళా రంగంలో, క్రీడా రంగంలోనూ రాణించడం అరుదైన విషయమని, దాన్ని చంద్రపాల్ సునాయాసంగా అధిగమించి, ఉన్నత స్థాయిలో నిలిచారని పలువురు ప్రశంసించారు. ఈ మేరకు గోదావరిఖని దుర్గా నగర్ లోని రెయిన్ బో పెంట్ హౌజ్ లో గురువారం రాత్రి జరిగిన సన్మాన కార్యక్రమంలో..ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన సింగరేణి ఉద్యోగి, కళాకారుడు, క్రీడాకారుడు, గోదావరిఖనికి చెందిన ఆర్.జి-3, ఓ.సి.పి-1 ఈ.పి. ఆపరేటర్ పోతుల చంద్రపాల్ ను స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్, నియర్ అండ్ డియర్, రామగుండం కళాకారుల సంక్షేమ సంఘం, గోదావరి సరిగమలు, రామగుండం ఏరియా యూ ట్యూబర్స్ అసోసియేషన్ సభ్యులు ఆత్మీయంగా పూల మాలలు, శాలువాలతో ఆత్మీయంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఒకే వ్యక్తి కళారంగంలో, క్రీడారంగంలోనూ రాణించడం అరుదైన విషయమని, దాన్ని చంద్రపాల్ సునాయసంగా అధిగమించి ఉన్నత స్థాయిలో నిలిచి కోల్ ఇండియా స్థాయిలో పలు పతకాలు సాధించారని, ఉద్యోగిగా కూడా అత్యుత్తమ నైపుణ్యంతో పని చేసారని, సమాజాభివృద్ధి కొరకై ప్రజలను చైతన్య పరిచే లఘు చిత్రాలు నిర్మించారని, తాను సమాజాన్ని చైతన్యపరచటమేగాక, దేహదానానికి ముందుకు వచ్చి ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. రిటైర్మెంట్ ఉద్యోగిగానేకానీ, కళాకారుడిగా కాదన్నారు. కళాకారుడికి ఆజన్మాంతం రిటైర్మెంట్ ఉండదన్నారు. మేజిక్ రాజా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో పి.ఎస్. అమరేందర్, సీనియర్ జర్నలిస్ట్ దయానంద్ గాంధీ, పలు పక్షాల బాధ్యులు, కళాకారులు దామెర శంకర్, సిరిగ సంజయ్ కుమార్, వేల్పుల మురళీధర్ యాదవ్, మొగరం గట్టయ్య, దీటి వెంకటస్వామి, అందె సదానందం, మేజిక్ హరి, మాదరి వాసు, తిప్పబత్తిని అంజయ్య, సోగాల వెంకటి, బోడకుంట వెంకట్రాజం, మూల శంకర్, మంథని సంపత్, తూము రాజేశ్వర్ రావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో ఉండాలి..

**- సాగులో మెలకువలు అందించాలి**
**- ఎరువులు, విత్తనాలకు కొరత లేదు**
**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**



**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, జూన్ - 07 (అక్షరం న్యూస్):** వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు. ఖరీఫ్ సీజన్ సాగుపై జిల్లాలోని ఏఓలు, ఏఈఓలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియం లో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా

అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడారు. ఏఓలు, ఏఈఓలు తమ పరిధిలోని రైతులకు అందుబాటులో ఉండా లని, సాగులో మెలకువలు అందించాలని సూచించారు. రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన తరువాత కచ్చితంగా రసీదు తీసుకోవాలని పేర్కొన్నారు. లూజ్ విత్తనాలు, ఎలాంటి గుర్తింపు లేని వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దని స్పష్టం చేశారు. ప్రభుత్వ, వ్యవ సాయ శాఖ గుర్తింపు ఉన్న పత్తి విత్తనాలు సాగు చేయాలని సూచించారు. దీనితో ఎలాంటి ఇబ్బంది ఉండదని వివరించారు. వ్యవసాయశాఖ అధికారులు తమ పరిధిలోని దుకాణాల్లో నిత్యం తనిఖీ చేయాలని, స్టాక్ రిజిస్టర్, నిలువలు సరి చూసుకోవాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లాలోని రైతులు విత్తనాలు, ఎరువుల విషయంలో ఆందోళన పడవద్దని, వ్యవసాయశాఖ అధికారుల సూచన మేరకు విత్తనాలు, ఎరువులు వాడాలని పిలుపు నిచ్చారు. ఇక్కడ జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**పత్తి రైతులకు సూచనలు..**

- ఈ వానాకాలం 2024 కి పత్తి విత్తనాలు కొనేముందు తెలుసుకోవాల్సిన విషయాలు
- బోల్ గార్డ్ %అఇ% ప్యాకెట్ 864 /- రూపాయలు మాత్రమే విత్తనాలకి సంబంధించి బిల్ (రసీదు) తీసుకోవాలి, మీ గ్రామంలో కానీ, మీ మండలంలో కానీ, మీ జిల్లాలో కానీ అధీకృత (లైసెన్స్) విత్తన డీలర్ దగ్గర మాత్రమే తీసుకోవాలి. పత్తి పంట యొక్క పత్తి దిగుబడి వచ్చేవరకు పంటకాలం అయిపోయేవరకు బిల్ ( రసీదు ) రైతు దగ్గరనే భద్రపరుచుకోవాలి
- తీసుకున్న బిల్ ( రసీదు) మీద విత్తన కంపెనీ పేరు, విత్తన రకం, బ్యాచ్ నెంబర్, లాట్ నెంబర్, రేటు ఉండాలి.
- విత్తన ప్యాకెట్ మీద తయారైన తేదీ, కాలం ముగిసిన తేదీ చూసుకోవాలి.
- ప్రతి విత్తన ప్యాకెట్ మీద %స్రమ్ముఎ% నెంబర్ ఉందా లేదా చూసుకోవాలి.
- గ్రామాలలో తక్కువ ధరకు, ఎక్కువ ధరకు అమ్మే వారి వివరాలు మీ మండల వ్యవసాయ అధికారికి చెప్పండి.
- పక్క జిల్లా నుండి పక్క రాష్ట్రాల నుండి తీసుకొచ్చి ఎవరైనా నకిలీ విత్తనలు, లూస్ విత్తనాలు అమ్మినచో మాకు ఫోన్ లో సంప్రదించండి..



- దయచేసి తొందరపడి అధీకృత (లైసెన్స్) డీలర్ దగ్గర కాకుండా ఇతరుల దగ్గర విత్తనాలు తీసుకొని ఇబ్బంది పడకూడదు.

# కాళేశ్వరం మేడిగడ్డ సందర్శించిన ఇరిగేషన్ మంత్రి ఉత్తమ కుమార్‌రెడ్డి



**- మరమ్మత్తు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశాలు**

**జ్యోతి నగర్ జూన్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** కాళేశ్వరం మెడిగడ్డ బ్యారేజిని రాష్ట్ర ఇరిగేషన్ ఫుడ్ %డ% సివిల్ సప్లై శాఖ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఆయనతోపాటు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఉన్నారు. కార్యక్రమానికి ముందు రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి కి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఘనంగ స్వాగతం పలికారు.అనంతరం ఇరిగేషన్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. నేషనల్ సేఫ్టీ డ్యాం అధికారులు గేట్లు తెరిచి ఉంచాలని సూచించారని ఆయన అన్నారు. మరమ్మత్తు పనుల్లో అధికారులు నవయుగ కంపెనీ జాప్యం చేస్తున్నదని ఉత్తంకుమార్ రెడ్డి చెప్పారు. పనులు వేగవంతం చేయాలని అధికారులకు కంపెనీ ప్రతినిధులకు ఆదేశాలు ఇచ్చినట్టు తెలిపారు.











# జూన్ 9వ తేదిన జరుగనున్న గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

**- జిల్లా వ్యాప్తంగా 12 సెంటర్లలో పరీక్ష రాయనున్న 4412 మంది అభ్యర్థులు...**
**- బయోమెట్రిక్ సిస్టంతో పూర్తి పారదర్శకంగా పరీక్షల నిర్వహణ...**
**- ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించే మోసగాళ్లను ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దు...**
**- గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు...**
**- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐ.పి.ఎస్...**



**మహబూబాబాద్ /గార్ల /జూన్ 7/అక్షరం న్యూస్:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి.జి.పి.యస్.సి.) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ %-×% ప్రిలిమినరీ పరీక్షకు పోలీసు శాఖ తరపున్న అన్నిరకాల భద్రత పరమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీస్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 12 సెంటర్లలో మొత్తం 4412 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, పరీక్షకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్నీ సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అత్యవసర సేవలకు గాను ప్రతి పరీక్ష కేంద్రం వద్ద మెడికల్ సిబ్బంది ఉంటారని, రెండు, మూడు సెంటర్లకు ఒక అంబులెన్స్ అందుబాటులో ఉంటుందని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుదని, ఎవ్వరూ కూడా పరీక్ష కేంద్రం పరిసరాలలో తిరగటానికి విలులేదన్నారు. ఎగ్జామ్స్ సెంటర్ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి జిరాక్స్ షాపులు తెరిచి ఉంచరాదని షాపు యజమానులకు సూచనలు చేశామన్నారు. గ్రూప్%-×% ఎగ్జామ్ రాసే అభ్యర్థులకు అసౌకర్యం కలుగకుండా టి.జి.ఆర్టీసీ డిపార్ట్మెంట్ వారు ప్రతి సెంటర్ కు స్పెషల్ బస్సులు నడపడం జరుగుతుందని అన్నారు. బయోమెట్రిక్ విధానం ద్వారా అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుందని, అభ్యర్థులు బయోమెట్రిక్, వెరీఫికేషన్ సిబ్బందికి సహకరించవలసిందిగా కోరారు.

పరీక్ష రోజున ఉదయం 9 గంటల నుండి అభ్యర్థులను పరీక్ష హాల్ లోనికి అనుమతి ఇస్తారని, 10 గంటలకు పరీక్ష సెంటర్ గెట్ మూసివేయడం జరుగుతుందని, 10 గంటల తర్వాత ఒక సెకండ్ ఆలస్యంగా వచ్చిన ఎవ్వరిని లోపలికి అనుమతించడం జరగదని తెలిపారు.

పరీక్ష కు వచ్చిన అభ్యర్థులు హాల్ టికెట్ లో ఉన్న నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఒక కలర్ ఫోటో, ఒరిజినల్ ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్,ఉద్యోగి గుర్తింపు కార్డ్,ఓటర్ గుర్తింపు కార్డ్ ఏదైనా ఒకటి తప్పనిసరిగా తీసుకొని రావాల్సి ఉంటుందని అన్నారు.

హాల్ టికెట్ పై ఒక ప్రస్తుత పాస్ ఫోటో అతికించాలి, అలాగే హాల్ టికెట్ పై ఫోటో సరిగ్గా కనిపించకపోయినట్లైతే 3-కలర్ ఫోటోలు తీసుకొని, హాల్ టికెట్ పై గెజిటెడ్ అధికారి సంతకం చేయించుకొని రావాలన్నారు.

పరీక్ష హాల్ లోనికి మొబైల్ ఫోన్స్, స్మార్ట్ వాచ్,అనాలాగ్ వాచ్, కాలిక్యులేటర్స్, వైట్ పేపర్స్, పెన్ డ్రైవ్స్, టాబ్లెట్స్, షూస్, హియరింగ్ సొల్యూషన్స్ సంబంధించిన గాడ్జెట్స్ అనుమతించడం జరగదన్నారు.

పరీక్ష పూర్తి అయిన తర్వాత ఒంటిగంట వరకు ఎవ్వరిని బయటకు పంపడం జరగదని, అభ్యర్థులు ఎగ్జామ్ రాసిన తర్వాత ప్రశ్నాపత్రం తమతో పాటు తీసుకు వెళ్ళడానికి వీలుగా ఉంటుంది అన్నారు. అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్, మాస్ కాపింగ్ చేసినట్లు తేలితే చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

